RNI : APTEL/2023/87662

# సింధూర దర్శిని

జాతీయ తెలుగు దినపత్రిక

ప్రతి అక్షరం అవినీతి పై సమరం

WWW.SINDHURADARSINI.COM WWW.EPAPER.SINDHURADARSINI.COM



కష్టపడితే ఏ లక్ష్యాన్నైనా సాధించవచ్చు

వివరాలు 3 లో

**విలేకరులు కావలెను**

సింధూరదర్శిని జాతీయ తెలుగు దినపత్రికలో జిల్లాల వారీగా పనిచేయుటకు జిల్లా ఇన్చార్జీలు మరియు మండలాల వారీగా పనిచేయుటకు విలేకరులు కావలెను. ఎలాంటి వేతనం ఇవ్వబడదు. యాడ్స్ పై ఆకర్షణీయమైన కమిషన్ ఇవ్వబడును. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. వివరాల కొరకు బయోడేటాతో క్రింది నంబర్‌ను సంప్రదించండి.

సెల్ నెంబర్ : 7 5 6 9 6 7 7 1 7 0

ప్రచురణ: తిరుపతి సంపుటి:3 సంచిక :235 సంపాదకులు: కలిచేటి వెంకయ్య మంగళవారం 21 జులై 2026 పేజీలు: 8 వెల:2

Circulated At :Tirupathi, Chittoor, Kadapa, SPSR Nellore, karnool, Prakasam, Hydrabad

## సీజేపీ కార్యకర్తలపైకి టియర్ గ్యాస్

ఢిల్లీలో ఉద్రిక్తత.. పార్లమెంట్ గేట్లు బంద్! – నీట్ అంశంపై సీజేపీ 'చలో సంసద్' పిలుపు

పార్లమెంట్ వైపు ర్యాలీని అడ్డుకున్న పోలీసులు – టియర్ గ్యాస్, లాఠీచార్జ్‌తో ఉద్రిక్తత

ఢిల్లీలో ఇంటర్నెట్ సేవల నిలిపివేత – అభిజీత్ దీప్కే నిరాహార దీక్ష విరమణ



**న్యూఢిల్లీ:** కాక్రోచ్ జనతా పార్టీ తలపెట్టిన చలో సంసద్ నిరసన ర్యాలీ మరింత ఉద్రిక్తంగా మారింది. ఉదయమే నిరసనకారులను జంతర్ మంతర్ వద్ద నిలువరించే ప్రయత్నం చేసినప్పటికీ.. వాళ్లు ముందుకు సాగారు. పలు అంచెల్లో ఏర్పాటు చేసిన భద్రతను దాటుకొని మరీ దాదాపు పార్లమెంటు సమీపంలోకి చేరుకున్నారు. దీంతో పోలీసులు ఆందోళనకారులను చెదరగొట్టేందుకు టియర్ గ్యాస్ ప్రయోగించాల్సి వచ్చింది. లాఠీఛార్జ్ కూడా చేశారు. ఈ క్రమంలో ఉద్రిక్త వాతావరణం నెలకొని తోపులాట జరిగింది. దీంతో పలువురు నిరసనకారులతో పాటు పోలీసులకూ గాయాలయ్యాయి. ఇదంతా పార్లమెంటుకు 200 మీటర్ల దూరంలోనే జరిగింది. ఈ క్రమంలో పార్లమెంట్ ప్రధాన ద్వారాల వద్ద భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు. కొన్ని గేట్లను మూసివేశారు. ఉద్రిక్త పరిస్థితుల దృష్ట్యా సెంట్రల్ ఢిల్లీలోని కొన్ని ప్రాంతాల్లో మొబైల్ ఇంటర్నెట్ సేవలను కూడా నిలిపివేశారు. శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టినట్లు అధికారులు వెల్లడించారు. మరోవైపు తమ కార్యకర్తలు ప్రశాంతంగా ఉండాలని సీజేపీ పిలుపునిచ్చింది. శాంతియుత పోరాటంతోనే లక్ష్యాన్ని సాధిస్తామని సోషల్ మీడియాలో పేర్కొంది. ఈ ఆందోళనకు ముందు పార్టీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే నిరాహార దీక్ష చేపట్టారు. అయితే ఆత్మహత్య చేసుకున్న ఓ నీట్ విద్యార్థిని తండ్రి విజ్ఞప్తి మేరకు దీక్ష విరమించినట్లు సీజేపీ తెలిపింది. పార్లమెంట్ ర్యాలీకి నాయకత్వం వహించాల్సిన అవసరం ఉందని ఆయనను ఒప్పించడంతో దీక్ష ముగిసిందని పార్టీ వెల్లడించింది. జంతర్‌మంతర్ వద్ద మరో వివాదం

మిగతా 2లో...

## ఒకవైపు వర్షాలు, మరోవైపు సమావేశాలు..

రెండూ దేశానికి మేలు చేయాలి: ప్రధాని మోదీ

పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ఫలప్రదం కావాలని ఆశాభావం వ్యక్తం చేసిన ప్రధాని

దేశ యువత ఆకాంక్షలు, సామర్థ్యం అంతరిక్షంలానే అనంతమైనవని కొనియాడిన మోదీ

తొలి ప్రైవేట్ రాకెట్ 'విక్రమ్-1' ప్రయోగాన్ని విజయవంతం చేసిన స్కైరూట్ యువతపై ప్రశంసలు

భారత్ సాధిస్తున్న విజయాలు యాదృచ్ఛికం కాదని, ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు లభిస్తోందని వెల్లడి

రాజస్థాన్ ఆయిల్ రిఫైనరీ, సెమీకండక్టర్ ప్లాంట్, గ్రీన్ హైడ్రోజన్ రైలు వంటి విజయాల ప్రస్తావన






**న్యూఢిల్లీ:** పార్లమెంట్ వర్షాకాల సమావేశాల ప్రారంభం సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ మీడియాతో మాట్లాడారు. ఈ వర్షాకాలం, అలాగే పార్లమెంట్ సమావేశాలు రెండూ దేశానికి ఫలప్రదంగా ఉండాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. దేశ యువత సాధిస్తున్న అద్భుత విజయాలను కొనియాడుతూ, వారి సామర్థ్యం, ఆకాంక్షలు అంతరిక్షం వలె అనంతమైనవని ప్రశంసించారు. "వర్షాకాలం అయినా, వర్షాకాల సమావేశాలైనా రెండూ చాలా ఫలప్రదమైనవి. ఈ రెండూ ఫలవంతంగా సాగినప్పుడు దేశ సంక్షేమానికి, సర్వ జీవుల సంక్షేమానికి మేలు జరుగుతుంది. అందుకే ఈసారి కూడా రెండూ సఫలం కావాలని కోరుకుంటున్నాను" అని ప్రధాని అన్నారు. గత నెలలో దేశం జాతీయ, అంతర్జాతీయ, అంతరిక్ష రంగాలలో అనేక మైలురాళ్లను అధిగమించిందని, ఈ విజయాల పరంపర దేశ పౌరులలో గర్వాన్ని నింపిందని ఆయన పేర్కొన్నారు.

అంతరిక్ష రంగంలో యువత సాధిస్తున్న విజయాలను ప్రధాని ప్రత్యేకంగా ప్రస్తావించారు. గతేడాది వర్షాకాల సమావేశాలకు ముందు ఒక భారతీయుడు అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి (ఐఎస్ఎస్) చేరుకున్నారని గుర్తుచేశారు. ఈసారి హైదరాబాద్‌కు చెందిన 'స్కైరూట్ ఏరోస్పేస్' అనే సంస్థ 'మిషన్ ఆగమన్' కింద దేశంలోనే తొలి ప్రైవేట్ ఆర్బిటల్ రాకెట్ 'విక్రమ్-1'ను విజయవంతంగా ప్రయోగించిందని తెలిపారు. "స్కైరూట్‌లో పనిచేస్తున్న యువత సగటు

మిగతా 2లో...





## సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల ప్రైవేటీకరణ అంటూ దుష్ప్రచారం

డాక్యుమెంట్ రైటర్లకు ఉపాధి మార్గాలు చూపిస్తాం

దీపం-2.0 లబ్ధిదారులకు నిర్ధారిత తేదీల్లో నగదు జమ

ఆర్టీజీఎస్ సమీక్షలో సీఎం చంద్రబాబు

**అమరావతి, సింధూరదర్శిని:** సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలను ప్రైవేటీకరిస్తున్నారంటూ కొందరు పని గట్టుకుని దుష్ప్రచారం చేస్తున్నారని దీనిపై వాస్తవా లను ప్రజలకు తెలియజేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు

మిగతా 2లో...

## డెంగీపై భారత్‌కు తొలి వ్యాక్సిన్

'క్యూడెంగా'కు ఆమోదం!

భారత్‌లో తొలి డెంగీ వ్యాక్సిన్‌కు ఆమోదం

నాలుగు రకాల డెంగీ వైరస్‌ల నుంచి రక్షణ

మూడు నెలల వ్యవధిలో రెండు డోసులు

ప్రయోగాల్లో ఆస్పత్రి చేరికలను 84 శాతం తగ్గించిన వైనం

దేశీయ తయారీతో ధర తగ్గే అవకాశం



వర్షాకాలం మొదలైతే డెంగీ భయం వెంటాడటం మనకు కొత్త కాదు. ఏటా వేలాది మంది ఆసుపత్రుల పాలవుతుంటారు. అలాంటి డెంగీ నియంత్రణలో భారత్ కీలక ముందడుగు వేసింది. దేశంలో తొలి డెంగీ వ్యాక్సిన్‌గా జపాన్‌కు చెందిన

మిగతా 2లో...



## ప్రత్యేక అవసరాలున్న పిల్లలకు మరింత మెరుగైన సేవలు అందించాలి

జిల్లా ఇంచార్జి మంత్రి కొలుసు పార్థసారథి

**బాపట్ల, సింధూరదర్శిని:** ప్రత్యేక అవసరాలున్న పిల్లలకు మరింత మెరుగైన జీవితాన్ని అందించడానికి అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా ఇంచార్జి మంత్రి మరియు రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి పేర్కొన్నారు. సోమవారం మున్సిపల్ హైస్కూల్ ఆవరణలో ఉన్న భవిత కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్,వి., స్థానిక ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు, రాష్ట్ర అగ్ని క్షత్రియ సంక్షేమ చైర్మన్ సి పాపారావు, బావుడా చైర్మన్ రాజశేఖర్ బాబు తో కలసి జిల్లా ఇంచార్జి

మిగతా 2లో...

## దశాబ్దాల మొండి సమస్యకు మంత్రి నారా లోకేశ్ శాశ్వత పరిష్కారం



మంగళగిరిలో దశాబ్దాల ఇంటి స్థలాల సమస్యకు మంత్రి లోకేశ్ పరిష్కారం

'మన ఇల్లు - మన లోకేశ్' కింద రెండో విడతలో 3 వేల మందికి పట్టాల పంపిణీ

ఈ నెల 21, 22 తేదీల్లో లబ్ధిదారులకు పట్టాలు అందించనున్న మంత్రి

నిషేధిత జాబితాలోని భూములకు ఎంజాయ్‌మెంట్ సర్టిఫికెట్లు జారీ

సుమారు రూ.1,000 కోట్ల విలువైన భూములకు పేదలకు శాశ్వత హక్కులు

**మంగళగిరి, సింధూరదర్శిని:** ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ, మంగళగిరి నియోజకవర్గంలో దశాబ్దాలుగా నెలకొన్న జఠిలమైన భూ సమస్యకు రాష్ట్ర ఐటీ, విద్య శాఖ మంత్రి నారా లోకేశ్ శాశ్వత పరిష్కారం చూపారు. ప్రభుత్వ భూముల్లో నివసిస్తున్న పేదలకు యాజమాన్య హక్కులు కల్పించే ప్రక్రియను వేగవంతం చేశారు. ఇందులో భాగంగా, 'మన ఇల్లు -- మన లోకేశ్' కార్యక్రమం కింద రెండో విడతలో సుమారు 3,000 కుటుంబాలకు ఈ నెల 21, 22 తేదీల్లో శాశ్వత పట్టాలు పంపిణీ చేసేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. మంగళగిరి నియోజకవర్గంలోని కొండవాలు, అటవీ, దేవాలయ భూముల్లో వేలాది కుటుంబాలు దశాబ్దాలుగా ఇళ్లు నిర్మించుకుని నివసిస్తున్నాయి. అయితే, ఆ స్థలాలపై వారికి ఎలాంటి చట్టబద్ధమైన హక్కులు లేకపోవడంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తమ ఆస్తులను పిల్లలకు బదిలీ చేయాలన్నా, అత్యవసరానికి రుణం పొందాలన్నా వీలుకాని దుస్థితి నెలకొంది. ఎన్నికల ప్రచారంలో ఈ సమస్యను గుర్తించిన లోకేశ్, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఆ మాట ప్రకారం, అధికారంలోకి వచ్చిన వెంటనే చర్యలు చేపట్టారు. ఈ ఏడాది ఏప్రిల్‌లోనే తొలి విడతలో భాగంగా రత్నాల చెరువు, యర్రబాలెం, నీరుకొండ వంటి ప్రాంతాల్లో 3,002 మందికి సుమారు రూ. 1,000 కోట్ల విలువైన భూములపై శాశ్వత హక్కులు కల్పించారు. ప్రస్తుతం రెండో విడతలో భాగంగా మంగళగిరి డీజీపీ కార్యాలయం సమీపంలోని సీకే కన్వెన్షన్ హాలులో పట్టాల పంపిణీ కార్యక్రమం జరగనుంది. ఈ విడతలో అందించే పట్టాల మార్కెట్ విలువ కూడా సుమారు రూ. 1,000 కోట్లు ఉంటుందని అంచనా.

**వివిధ కేటగిరీల కింద పట్టాల పంపిణీ:**

సెక్షన్ 22ఏ సమస్యకు పరిష్కారం: మంగళగిరి, నవులూరు గ్రామాల్లోని

# సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల ప్రైవేటీకరణ అంటూ దుష్ప్రచారం

(మొదటిపేజీ తరువాయి)

ఆదేశించారు. ప్రజలకు మెరుగైన సేవలందించేందుకే రిజిస్ట్రేషన్ సేవా కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. రాష్ట్ర సచివాలయంలోని ఆర్టీజీఎస్ సెంటర్లో సోమవారం వివిధ శాఖల పనితీరుపై సీఎం చంద్రబాబు సమీక్షించారు.

**సేవల సులభతరానికే రిజిస్ట్రేషన్ సేవా కేంద్రాలు**

సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను ప్రైవేటీకరిస్తున్నారనే అంశం సమీక్షలో ప్రస్తావనకు వచ్చింది. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ..."ప్రజలకు మెరుగైన రిజిస్ట్రేషన్ సేవలందించేందుకు ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉంది. రిజిస్ట్రేషన్ సేవలను మరింత సులభతరం చేసేలా రిజిస్ట్రేషన్ సేవా కేంద్రం-శాఖలను ఏర్పాటు చేస్తున్నాం. ఇది ప్రైవేటీకరణ ఎంత మాత్రమూ కాదు. పాస్ పోర్టు సేవా కేంద్రాల తరహాలోనే రిజిస్ట్రేషన్ సేవా కేంద్రాలు పని చేస్తాయి. పాస్ పోర్టు సేవా కేంద్రాల పనితీరు ఏ విధంగా జరుగుతుందో... ఆ తర్వాత ప్రక్రియ ఏ విధంగా జరుగుతుందో వివరించండి. పాస్ పోర్టు సేవా కేంద్రాలు అందుబాటులోకి వచ్చాక పాస్ పోర్టు ప్రాసెసింగ్ అనేది చాలా సులువైంది. ఇదే తరహాలో రిజిస్ట్రేషన్ సేవా కేంద్రాల పనితీరు ఉంటుంది. అయితే రిజిస్ట్రేషన్ సేవా కేంద్రాల విషయంలో కొందరు పనిగట్టుకుని దుష్ప్రచారం చేస్తున్నారు. ప్రజలకు వాస్తవాలు వివరించే బాధ్యతను అధికారులు తీసుకోవాలి. రిజిస్ట్రేషన్ సేవా కేంద్రాల వల్ల కలిగే లాభాలను వివరించాలి. అలాగే డాక్యుమెంట్ రైటర్లు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. డాక్యుమెంట్ రైటర్ల ఉపాధికి ఇబ్బంది లేని విధంగా మార్గాలు చూపెడతాం. దీపం-2.0 పథక లబ్దిదారులకు ఇచ్చే సబ్సిడీని క్రమపద్ధతిలో ఇవ్వాల్సిన అవసరం ఉంది. ఈ సబ్సిడీని నిర్ధారిత తేదీల్లో ఇచ్చే అంశాన్ని పరిశీలించాలి. ఈ అంశంపై పౌర సరఫరాల శాఖ-ఆర్థిక శాఖ అధికారులు సమన్వయం చేసుకోవాలి. దీనికి సంబంధించిన సాంకేతిక అంశాలను పరిశీలించి అమలు చేయాలి"అని సీఎం చంద్రబాబు ఆదేశించారు.

**లిటిగెంట్ పిటిషనర్లకు కౌన్సెలింగ్**

"లిటిగెంట్ పిటిషనర్లను ఏ విధంగా కట్టడి చేయాలి. ఎలాంటి ప్రజా ప్రయోజనం లేకుండా చేసే ఫిర్యాదు దారులను గుర్తించి వారికి కౌన్సెలింగ్ ఇవ్వాలి. రాష్ట్ర వ్యాప్తంగా 81 మంది లిటిగెంట్ పిటిషనర్లు ఉన్నట్టు గుర్తించాం. వీరు సరాసరి ఒక్కొక్కరు 246 పిటిషన్లు పెడుతున్నారు. వీరి వివరాలను జిల్లా కలెక్టర్లకు పంపించాలి. వారు పెట్టే అర్జీల్లో ప్రజా ప్రయోజనాలు ఉంటే వాటిని పరిశీలించాలి. ప్రభుత్వాన్ని, అధికారులను బద్నాం చేసే ఉద్దేశంతో పిటిషన్లు పెట్టే వారిని గుర్తించాలి. ఫిర్యాదుల పరిష్కారంలో ఆర్థికేతర సమస్యలను వెంటనే పరిష్కరించాలి. ప్రాధాన్యతల వారీగా ఆర్థిక సమస్యలను పరిష్కరిద్దాం. ఈ ఏడాది ఎల్ నినో ప్రభావం కారణంగా ప్రస్తుతం 49 శాతం లోటు వర్షపాతం ఉంది. ఈ ప్రభావం నుంచి బయటపడేసే ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించాలి. ఈ మేరకు రైతుల్లో అవగాహన కల్పించాలి. డ్రై క్రాప్స్ వేసేలా రైతులను ప్రోత్సహించండి. ఇదే సమయంలో వీబీ జీ రామ్ జీ పనులను పెద్ద ఎత్తున చేపట్టాలి. జలధార పనులకు వీబీ జీ రామ్ జీ పనుల్ని అనుసంధానం చేయాలి. ప్రజాభిప్రాయాలను ఎప్పటికప్పుడు తెలుసుకుని పని విధానం మార్చుకోవాలి. పరిపాలనా విధానాలను మెరుగుపరుచుకోవాలి. సమస్యలు ఉత్పన్నమయ్యాక చర్యలు తీసుకోవడంతోపాటు... ముందుగానే ఏయే సమస్యలు వస్తాయనే విషయాన్ని అంచనా వేసి.. దానికి అనుగుణంగా చర్యలు తీసుకోవాలి" అని ముఖ్యమంత్రి సూచించారు. ఈ సమీక్షలో సీఎస్ సాయి ప్రసాద్ సహా వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# డెంగీపై భారత్‌కు తొలి వ్యాక్సిన్

(మొదటిపేజీ తరువాయి)

టకెడా కంపెనీ రూపొందించిన 'క్యూడెంగా'కు 'కేంద్ర ఔషధ ప్రమాణాల నియంత్రణ సంస్థ (సీడీఎస్‌సీఓ) ఆమోదం తెలిపింది. దీంతో డెంగీ నివారణలో భారత్‌కు మరో కీలక ఆయుధం అందుబాటులోకి రానుంది.

భారత్‌లో గత రెండు దశాబ్దాలుగా డెంగీ కేసులు వేగంగా పెరుగుతున్నాయి. పట్టణీకరణ, వాతావరణ మార్పులు, దోమల వ్యాప్తికి అనుకూల పరిస్థితులు, జనాభా పెరుగుదల ఇందుకు ప్రధాన కారణాలుగా నిపుణులు చెబుతున్నారు. ప్రపంచవ్యాప్తంగా నమోదవుతున్న డెంగీ కేసుల్లో దాదాపు మూడో వంతు భారత్‌లోనే ఉంటాయని అంచనా. ముఖ్యంగా వర్షాకాలం, ఆ తర్వాతి నెలల్లో ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులపై తీవ్ర ఒత్తిడి పడుతోంది. క్యూడెంగా (టీఏకే-003)ను జపాన్‌కు చెందిన ఔషధ సంస్థ టకెడా అభివృద్ధి చేసింది. ఇది లైవ్ అటెన్యుయేటెడ్ టెట్రావాలెంట్ వ్యాక్సిన్. అంటే డెంగీ వైరస్‌లోని నాలుగు రకాలైన డెన్‌వీ-1, డెన్‌వీ-2, డెన్‌వీ-3, డెన్‌వీ-4పై రోగనిరోధక శక్తిని పెంచేలా రూపొందించారు. ఈ వ్యాక్సిన్‌ను మూడు నెలల వ్యవధిలో రెండు డోసులుగా ఇస్తారు. చర్మం కింద ఇంజెక్షన్ రూపంలో వేస్తారు. డెంగీ అధికంగా ఉన్న దేశాల్లో సమగ్ర నియంత్రణ వ్యూహంలో భాగంగా దీన్ని వినియోగించాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌వో) ఇప్పటికే సూచించింది.

ఈ వ్యాక్సిన్‌కు మరో ప్రత్యేకత కూడా ఉంది. గతంలో అందుబాటులో ఉన్న డెంగ్‌వాక్సియా వ్యాక్సిన్ తీసుకునే ముందు వ్యక్తికి ఇప్పటికే డెంగీ సోకిందో లేదో రక్త పరీక్ష చేయాల్సి వచ్చేది. అలాంటి అవసరం క్యూడెంగాకు లేదు. డెంగీ వచ్చినా, రాకపోయినా ఈ వ్యాక్సిన్ ఇవ్వొచ్చు. దీంతో సామూహిక టీకా కార్యక్రమాలను సులభంగా నిర్వహించే అవకాశం ఉంటుంది. ప్రస్తుతం యూరోపియన్ యూనియన్, బ్రిటన్, బ్రెజిల్, ఇండోనేషియా, అర్జెంటీనా సహా 40కిపైగా దేశాల్లో ఈ వ్యాక్సిన్‌కు అనుమతులు లభించాయి. ఇప్పుడు ఆ జాబితాలో భారత్ కూడా చేరింది. క్యూడెంగా ప్రభావంపై నిర్వహించిన టైడ్స్ ఫేజ్-3 క్లినికల్ అధ్యయనంలో 20 వేల మందికిపైగా పిల్లలు, యువత పాల్గొన్నారు. సుమారు నాలుగున్నరేళ్ల పరిశీలనలో ఆసుపత్రిలో చేరే పరిస్థితిని 84 శాతం వరకు తగ్గించినట్లు గుర్తించారు. ప్రయోగశాల పరీక్షల్లో నిర్ధారిత డెంగీ కేసులపై దాదాపు 61 శాతం రక్షణ కల్పించినట్లు వెల్లడైంది. గతంలో సోకిన వారికైనా, సోకని వారికైనా తీవ్రమైన డెంగీ ప్రమాదాన్ని తగ్గించడంలో మంచి ఫలితాలు కనిపించాయి. వైరస్ రకాన్ని బట్టి ప్రభావంలో కొంత తేడా ఉన్నప్పటికీ మొత్తం ఫలితాలు ఆశాజనకంగా ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. భారత్‌లో ఈ వ్యాక్సిన్ ధరను ఇంకా ప్రకటించలేదు. అయితే హైదరాబాద్‌కు చెందిన 'బయోలాజికల్-ఈ'తో టకెడా ఇప్పటికే ఉత్పత్తి ఒప్పందం కుదుర్చుకుంది. ఏడాదికి ఐదు కోట్ల డోసులు తయారు చేసే సామర్థ్యాన్ని లక్ష్యంగా పెట్టుకుంది. దేశీయంగా తయారీ ప్రారంభమైతే ధరలు తగ్గే అవకాశముందని భావిస్తున్నారు. మొదట ప్రైవేటు ఆసుపత్రుల్లో అందుబాటులోకి వస్తుందా, లేక ప్రభుత్వ టీకా కార్యక్రమంలో చేర్చుతారా అన్న విషయంపై త్వరలో స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

# ఏపీ యువతకు టూరిజం గైడ్స్‌గా ఉపాధి అవకాశాలు: మంత్రి కందుల దుర్గేష్

జైపూర్ లో టూరిజం గైడ్స్ ఫెడరేషన్ ప్రెసిడెంట్ నరేంద్ర సింగ్ రాథోర్ తో మంత్రి కందుల దుర్గేష్ కీలక భేటీ

ఏపీకి రండి అని యువతకు గైడ్స్ గా శిక్షణ ఇవ్వండి అని టూరిజం గైడ్స్ ఫెడరేషన్ ప్రెసిడెంట్ కు అధికారిక ఆహ్వానం

ఏఐ డిజిటల్ గైడ్స్‌తో పాటు పర్యాటక ప్రాంతాల్లో అందుబాటులోకి ప్రొఫెషనల్ టూర్ గైడ్స్ వస్తారన్న మంత్రి దుర్గేష్


పర్యాటకులు తమ పర్యటనల్లో వ్యక్తిగత గైడ్స్ కావాలని కోరుకుంటే శిక్షణ పొందిన యువత ఎంతగానో దోహదపడతారని మంత్రి దుర్గేష్ వెల్లడి


రాజస్థాన్(జైపూర్)/అమరావతి: రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపరచడమే ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యత అని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు. రాజస్థాన్ లోని జైపూర్‌లో రెండో రోజు పర్యటిస్తున్న మంత్రి దుర్గేష్ .. టూరిస్ట్ గైడ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ప్రెసిడెంట్ నరేంద్ర సింగ్ రాథోర్ ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌లో పర్యాటక రంగ అభివృద్ధి, యువతకు ఉపాధి కల్పనపై వారు సుదీర్ఘంగా చర్చించారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో ప్రవేశపెట్టిన 2026 వార్షిక బడ్జెట్‌లో పర్యాటక, ఆతిథ్య రంగాలకు విశేష ప్రాధాన్యం కల్పించిందని.. అందులో భాగంగా పర్యాటక రంగంలోని 20 కీలక విభాగాలలో 10,000 మంది యువతకు టూరిజం అండ్ హాస్పిటాలిటీ స్కిల్ కౌన్సిల్ వంటి సంస్థల ఆధ్వర్యంలో నైపుణ్య శిక్షణ అందించాలని నిర్ణయించిన అంశాన్ని గుర్తుచేశారు. ఈ అంశాన్ని దృష్టిలో ఉంచుకొని ఆల్ ఇండియా టూరిజం గైడ్స్ ఫెడరేషన్ సహకారంతో ఎక్కువ మంది ఆంధ్రప్రదేశ్



యువతకు అంతర్జాతీయ స్థాయి శిక్షణ అందించి వారిని ప్రొఫెషనల్ టూర్ గైడ్స్‌గా తీర్చిదిద్దాలని మంత్రి దుర్గేష్ ఆయనను కోరారు. తద్వారా స్థానిక యువతకు స్వయం ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఏపీలో పర్యాటక సేవలను మెరుగుపరచడంతో పాటు, స్థానికంగా పర్యాటక రంగంలో వస్తున్న డిమాండ్‌కు అనుగుణంగా యువతను తీర్చిదిద్దడం , వారికి శిక్షణను అందించేందుకు త్వరలోనే ఆంధ్రప్రదేశ్‌లో పర్యటించాలని ఫెడరేషన్ ప్రతినిధులను మంత్రి కందుల దుర్గేష్ అధికారికంగా ఆహ్వానించారు. పర్యాటక ప్రాంతాలలో సందర్శకులకు మెరుగైన సేవలందించేందుకు ఇటీవల ప్రవేశపెట్టిన 'ఏఐ డిజిటల్ గైడ్స్'తో పాటు, శిక్షణ పొందిన గైడ్స్ కూడా అందుబాటులో ఉంటారని మంత్రి దుర్గేష్ తెలిపారు. పర్యాటకులు తమ పర్యటనల్లో వ్యక్తిగత గైడ్స్ కావాలని కోరుకుంటే ఈ శిక్షణ పొందిన యువత ఎంతగానో దోహదపడతారని పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ల ఆధ్వర్యంలో పర్యాటక రంగం ద్వారా రాష్ట్రంలోయువతకు భారీగా ఉపాధి అవకాశాల కల్పనకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి కందుల దుర్గేష్ పునరుద్ఘాటించారు. పర్యటనలో మంత్రి దుర్గేష్ తో పాటు ఏపీ పర్యాటక స్పెషల్ చీఫ్ సెక్రటరీ అజయ్ జైన్ ఉన్నారు.

# అంగన్వాడి సెంటర్లకు ఇండక్షన్ స్టవ్‌లు పంపిణీ





గూడూరు (సింధూర దర్శిని) 20 జూలై నెల్లూరు జిల్లా ; చిల్లకూరు మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఐసిడిఎస్ సిడిపిఓ షేక్. మెహబూబి ఆధ్వర్యంలో అంగన్వాడి సెంటర్లకు ఇండక్షన్ స్టవ్‌లను ఎంపీపీ తుపాకుల వెంకటరమణమ్మ చేతుల మీదుగా మండల అధ్యక్షులు దువ్వూరు రాజశేఖర్‌రెడ్డి అధ్యక్షతన సోమవారం అంగన్వాడి కార్యకర్తలకు అందజేశారు. ఈ సందర్భంగా దువ్వూరు రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఇంధన పొదుపు కార్యక్రమంలో భాగంగా ఇండక్షన్ స్టవ్ లను రాష్ట్ర ప్రభుత్వం ఇస్తుందని అన్నారు. అంతేకాకుండా నెలకు 500 రూపాయలు కరెంటు బిల్లు కూడా ప్రభుత్వమే భరిస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో వెంకటరావు, నాయకులు ఆడిటర్ రామ చంద్రరావు, గుండాల లీలావతి, పెనుబోలు జానకిరామ్ రెడ్డి, చిట్టేటి నారాయణ, ఓడూరు సతీష్‌రెడ్డి, రామచంద్రారెడ్డి, చిరంజీవి, అంగన్వాడీ సూపర్వైజర్లు, రేణుక, శివ జ్యోతి, అంగన్వాడి కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్రత్యేక అవసరాలున్న పిల్లలకు మరింత మెరుగైన సేవలు అందించాలి

(మొదటిపేజీ తరువాయి)

మంత్రి మరియు రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి సందర్శించి పరిశీలించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలున్న పిల్లలకు మరింత మెరుగైన జీవితాన్ని అందించడానికి అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. భవిత కేంద్రాల బలోపేతానికి చర్యలు సమగ్ర విద్యతో ప్రతి చిన్నారికి విద్య బుద్ధులు అభివృద్ధే లక్ష్యంగా అధికారులు పని చేయాలన్నారు.ప్రతి చిన్నారికి సమాన విద్య అవకాశాలు కల్పించేయాలన్నదే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల ముఖ్య ఉద్దేశమన్నారు. మానసికంగా,బుద్ధి మాంద్యం పిల్లల ప్రత్యేక అవసరాలున్న విద్యార్థుల భవిష్యత్తును మెరుగుపరిచేందుకు భవిత సహాయక కేంద్రాలు ఏర్పాటు చేసి, శిక్షణ పొందిన ఉపాధ్యాయులను నియమించడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం 17 మంది విద్యార్థులు శిక్షణ పొందుతున్నారని తెలిపారు. భవిత కార్యక్రమంలోని 21 విభాగాలకు అనుగుణంగా సేవలు అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ మంత్రికి వివరించారు. భవిత కేంద్రంలోని శిక్షణ పొందుతున్న మానసిక బుద్ధి మద్యం పిల్లల తల్లులతో మంత్రి మాట్లాడుతూ ఇక్కడ మీ పిల్లలకు అవసరమైన ఏర్పాట్లను బాగున్నాయని గతంలో మీ పిల్లలను ఎక్కడ ఉంచేవారని, ఈ భవిత కేంద్రం ద్వారా మీ పిల్లలకు అన్ని సౌకర్యాలు అందుతున్నాయని మీ పిల్లలు భవిష్యత్తు ఎలా ఉండాలని, మీరు కోరుకుంటున్నారని, తల్లుల ను అడిగి మంత్రి తెలుసుకున్నారు. కొందరు తమ పిల్లలు మానసిక స్థితి నుండి మామూలు చితికి వచ్చేలా ఇక్కడ విద్యాబుద్ధులు నేర్పించడానికి చర్యలు తీసుకోవాలని, పిల్లలు వారి పనులు వారే చేసుకునే విధంగా శిక్షణ ఇవ్వాలని, పిల్లల భద్రత కూడా కల్పించాలని, ఈ భవిత కేంద్రం మా పిల్లలకు చాలా ఉపయోగారంగా ఉందని వారు మంత్రికి వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీ ఓ. ఏ.హరి కుమార్, డి ఈ ఓ.శ్రీనివాస్ సింగ్, డి ఈ ఈ నాగజ్యోతి, తహశీల్దార్ షేక్ సలీమ,పిల్ల తల్లులు భవిత కేంద్రం ఇంచార్జి జ్యోస్నా తదితరులు పాల్గొన్నారు.

# ఒకవైపు వర్షాలు, మరోవైపు సమావేశాలు..

(మొదటిపేజీ తరువాయి)

వయసు కేవలం 28 సంవత్సరాలు. నేను 56 ఏళ్ల యువకుడి గురించి మాట్లాడటం లేదు, 28 ఏళ్ల సగటు వయసున్న యువత గురించి మాట్లాడుతున్నాను. వీరు అంతర్జాతీయ స్థాయిలో భారత పతాకాన్ని సగర్వంగా ఎగరవేశారు" అని మోదీ అన్నారు. భారతదేశ ప్రతిష్ఠ ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు, ఆమోదం పొందుతోందని ప్రధాని వివరించారు. "ఇది యాదృచ్ఛికంగా జరుగుతున్నది కాదు. ఇదొక శక్తిమంతమైన సందేశం. మన దేశ యువత సామర్థ్యం, ఆకాంక్షలు అంతరిక్షం వలె అపరిమితమైనవి అనడానికి ఇంతకంటే స్ఫూర్తిదాయకమైన సందేశం మరొకటి ఉండదు" అని ఆయన వ్యాఖ్యానించారు. ఇదే సమయంలో దేశంలో సాధించిన ఇతర విజయాలను కూడా ప్రధాని గుర్తుచేశారు. రాజస్థాన్‌లో భారీ ఆయిల్ రిఫైనరీని జాతికి అంకితం చేయడం, దేశంలో మూడో సెమీకండక్టర్ ప్లాంట్‌ను ప్రారంభించడం, ప్రపంచంలో అతికొద్ది దేశాల వద్ద మాత్రమే ఉన్న గ్రీన్ హైడ్రోజన్ ఆధారిత రైలును అందుబాటులోకి తీసుకురావడం వంటివి జరిగాయని తెలిపారు. "ఈ విజయాలన్నీ భారతదేశ శాస్త్రవేత్తలు, ఇంజనీర్లు, ఆవిష్కర్తలు, పారిశ్రామికవేత్తలు, కార్మికుల అంకితభావానికి నిదర్శనం. వీరంతా దేశం కోసం కలిసికట్టుగా పనిచేస్తున్నారు" అని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

# దశాబ్దాల మొండి సమస్యకు మంత్రి నారా లోకేశ్ శాశ్వత పరిష్కారం

(మొదటిపేజీ తరువాయి)

కొన్ని సర్వే నంబర్ల భూములు సెక్షన్ 22ఏ(1)(ఘ) కింద నిషేధిత ఆస్తుల జాబితాలో ఉండటంతో 1,622 నివాస గృహాల రిజిస్ట్రేషన్లు నిలిచిపోయాయి. ఈ నిషేధాన్ని తొలగిస్తూ, ఆర్డీవో ధ్రువీకరించిన 'ప్రాపర్టీ ఎంజాయ్‌మెంట్ సర్టిఫికెట్ల'ను మంత్రి లోకేశ్ లబ్ధిదారులకు అందజేయనున్నారు. స్టీల్ బ్రిడ్జ్ నిర్వాసితులకు పట్టాలు: అమరావతిలో బకింగ్‌హామ్ కాలువపై స్టీల్ బ్రిడ్జ్ నిర్మాణంతో నిర్వాసితులైన 81 మందికి పునరావాసం కింద ఆత్మకూరు లేఅవుట్‌లో ప్లాట్లను కేటాయించారు. వీరికి సంబంధించిన పట్టాలను కూడా ఈ కార్యక్రమంలో పంపిణీ చేయనున్నారు.

**G.O.Ms.No.30 కింద క్రమబద్ధీకరణ:**

150 చదరపు గజాల లోపు విస్తీర్ణంలో ఉన్న ప్రభుత్వ స్థలాలను క్రమబద్ధీకరిస్తూ 906 పట్టాలను సిద్ధం చేశారు. వీటిలో తాడేపల్లి మండలానికి 630, మంగళగిరి మండలానికి 276 పట్టాలు ఉన్నాయి. మొత్తంమీద, దశాబ్దాలుగా కాగితాలపై హక్కుల్లేక అభద్రతాభావంతో జీవిస్తున్న వేలాది కుటుంబాలకు మంత్రి లోకేశ్ చొరవతో శాశ్వత భరోసా లభించనుంది.

# సీజేపీ కార్యకర్తలపైకి టియర్ గ్యాస్

(మొదటిపేజీ తరువాయి)

కూడా చెలరేగింది. ఎలాంటి అత్యవసర పరిస్థితి లేకపోయినా ఒక అంబులెన్స్‌ను నిరసన ప్రాంగణంలోకి పంపారని సీజేపీ ఆరోపించింది. దాంతో తొక్కిసలాట జరిగే పరిస్థితి ఏర్పడిందని పేర్కొంది. శాంతియుతంగా జరుగుతున్న ఆందోళనను భంగం కలిగించేందుకే ఇలా చేశారని కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పించింది.





## చట్ట ప్రకారం విచారణ జరిపి బాధితులకు న్యాయం చేస్తాం

### జిల్లా ఎస్పి డా.అజిత వెజెండ్ల

నెల్లూరు( సింధూర దర్శిని) 20 జూలై నెల్లూరు జిల్లా ; ప్రజా సమస్యలను సత్వరంగా పరిష్కరించడంతో పాటు, ప్రతి ఫిర్యాదును క్షుణ్ణంగా విచారించి న్యాయం చేయాలని ప్రజా వినతులు పునరావృతం కాకుండా బాధ్యతా యుతంగా వ్యవహరించాలని జిల్లా ఎస్పి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ డా. అజిత వేజెండ్ల మరియు ఇతర అధికారుల సమక్షంలో నిర్వహించిన "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజల నుండి 161 ఫిర్యాదులు స్వీకరించారు. ప్రజా ఫిర్యాదుల పట్ల ఎలాంటి అలసత్వం ప్రదర్శించరాదు. ప్రజలతో మర్యాదపూర్వకంగా, జవాబుదారీతనంతో వ్యవహరించాలి.
ప్రతి పిటిషన్‌ను సమగ్రంగా విచారించి త్వరితగతిన పరిష్కరించాలి. బాధితులకు చట్టపరమైన న్యాయం అందేలా చర్యలు చేపట్టాలి అని ఈ సందర్భంగా పోలీస్ అధికారులకు సూచనలు ఇచ్చారు. పి జి ఆర్ ఎస్ నందు వచ్చిన ప్రతి ఫిర్యాదుపై చట్టపరంగా విచారణ జరిపి బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్. పి తో పాటు అడిషనల్ ఎస్. పి అడ్మిన్ సౌజన్య వేమారెడ్డి సీఐ సుబ్బారావు , భక్తవత్సల్ రెడ్డి దశరద రామారావు, శ్రీనివాసులు రెడ్డి, పీజీఆర్ఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రూల్స్ అతిక్రమించిన వారిపై చట్ట ప్రకారం చర్యలు

### మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శాంతి



గూడూరు (సింధూర దర్శిని) 20 జూలై నెల్లూరు జిల్లా ; స్కూలు మరియు కాలేజీ బస్సులో నడిపే డ్రైవర్లు వాహనాలకు సంబంధించిన పత్రాలను ఎప్పుడూ అందుబాటులో ఉంచుకోవాలని అతివేగంతో వాహనాలు నడపవద్దని రూల్స్ అతిక్రమించిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని గూడూరు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శాంతి హెచ్చరించారు. గూడూరు పట్టణంలోని బనిగిసాహెబ్ పేట వద్ద మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సౌజన్య స్కూల్ మరియు కాలేజీ బస్సులను తనిఖీ చేశారు వాహనాల్లో ఫస్ట్ ఎయిడ్ కిట్లు వాహన పత్రాలను పరిశీలించారు. శాంతి మాట్లాడుతూ వాహనాలకు సంబంధించిన పత్రాలు ఎప్పుడూ అందుబాటులో ఉంచుకోవాలని విద్యార్థినీ విద్యార్థులను ఎక్కించుకొని ప్రయాణించేటప్పుడు డ్రైవర్లు జాగ్రత్తలు పాటించాలని రూల్స్ కు వ్యతిరేకంగా ఎవరైనా డ్రైవింగ్ చేస్తే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు .

## చికిత్స పొందుతున్న విద్యార్థి తల్లికి 25000వేలు ఆర్థిక సాయం

### ప్రధానోపాధ్యాయురాలు బాలనాగమ్మ

నెల్లూరు( సింధూర దర్శిని) 20 జూలై నెల్లూరు జిల్లా ; గూడూరు మున్సిపల్ పరిధిలోని చెన్నూరు బాలుర ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న గొట్టిముక్కల శ్రీను అనే విద్యార్థి తల్లి ప్రమాదవశాత్తు జూన్ 24వ తేదీ మనుబోలు జాతీయ రహదారిపై ఆటో యాక్సిడెంట్ అవ్వటంతో ఒక చేయి తెగిపోయింది మరో చేతికి రెండు వేళ్ళు తెగిపోవడంతో నెల్లూరులోని చికిత్స పొందుతున్న విద్యార్థి తల్లికి ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి 25000 వేలు సేకరించి వైద్య ఖర్చులకు నిమిత్తం గొట్టిముక్కల లక్ష్మికి అందించడం జరిగింది. ప్రధాన ఉపాధ్యాయురాలు బాలనాగమ్మ మాట్లాడుతూ మా స్కూల్ అసెంబ్లీలో చెప్పిన వెంటనే ఉపాధ్యాయులు, విద్యార్థులు వెంటనే స్పందించి వారికి తగినంత నగదు ను ఇవ్వడం జరిగింది. ఆమె త్వరగా కోలుకోవాలని తెలిపారు.



# కష్టపడితే ఏ లక్ష్యాన్నైనా సాధించవచ్చు

**అపజయాన్ని విజయానికి పునాదిగా మలుచుకోవాలి**

**రాష్ట్ర పురపాలక పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ**

**ప్రతిభావంతులైన విద్యార్థులకు "షైనింగ్ స్టార్స్ అవార్డ్స్-2026" అవార్డులు**

**అవార్డులు ప్రదానం చేసిన మంత్రి, కలెక్టర్ హిమాన్షు శుక్ల**



నెల్లూరు( సింధూర దర్శిని) 20 జూలై నెల్లూరు జిల్లా ; జీవితంలో ఏ లక్ష్యాన్నైనా సాధించాలంటే కష్టపడటమే ఏకైక మార్గమని, అపజయాన్ని చూసి నిరాశ చెందకుండా దానిని విజయానికి పునాదిగా మలుచుకోవాలని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ విద్యార్థులకు సూచించారు. సోమవారం ఉదయం విద్యాశాఖ ఆధ్వర్యంలో నెల్లూరులోని కస్తూర్బా కళాక్షేత్రంలో నిర్వహించిన "షైనింగ్ స్టార్స్ అవార్డ్స్-2026" కార్యక్రమంలో పదో తరగతి, ఇంటర్మీడియట్ ప్రతిభావంతులైన విద్యార్థులను సత్కరించి ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ చిన్నప్పుడు ఆటలపై మక్కువతో చదువుపై శ్రద్ధ పెట్టకపోవడంతో తాను పదో తరగతిలో ఒకసారి విఫలమైనట్లు మంత్రి గుర్తు చేసుకున్నారు. అయితే ఆ అపజయాన్ని సవాల్‌గా తీసుకుని రోజుకు 15--16 గంటలు కష్టపడి చదివి ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించానని చెప్పారు. అనంతరం వీఆర్ కళాశాలలో డిగ్రీ, ఎస్వీ యూనివర్సిటీలో ఎంఎస్సీ పూర్తి చేసి రెండింటిలోనూ కాలేజ్ టాపర్‌గా నిలిచానన్నారు. నెలకు రూ.120 జీతంతో పార్ట్‌టైమ్ లెక్చరర్‌గా ప్రారంభమైన తన ప్రయాణం, నేడు దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులకు విద్యను అందించే సంస్థలను నిర్మించే స్థాయికి చేరిందన్నారు. ప్రతి విద్యార్థిలోనూ ప్రత్యేకమైన ప్రతిభ ఉంటుందని, దానిని గుర్తించి ప్రోత్సహించే బాధ్యత ఉపాధ్యాయులు, తల్లిదండ్రులపై ఉందన్నారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో విద్యా రంగంలో అనేక సంస్కరణలు అమలవుతున్నాయని, విద్యార్థుల భవిష్యత్తు కోసం ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల మాట్లాడుతూలి, విద్యార్థులకు కేవలం ప్రతిభ ఉంటే సరిపోదని, జీవితంలో ఉన్నత శిఖరాలను చేరుకోవాలంటే అంకితభావం కమిట్‌మెంట్ , క్రమశిక్షణ అత్యంత అవసరమన్నారు. పదో తరగతి, ఇంటర్మీడియట్ విద్య విద్యార్థుల జీవితంలో కీలకమైన మైలురాళ్లని, వారి విజయాల వెనుక తల్లిదండ్రులు, ముఖ్యంగా తల్లులు పడే కష్టం ఎంతో గొప్పదని కొనియాడారు. తాను కూడా 23 సంవత్సరాల క్రితం ఇంటర్మీడియట్ టాపర్‌గా ఇలాంటి వేదికపైనే నిలబడ్డానని, నేడు అదే వేదికపై విద్యార్థులను అభినందించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. పాఠశాల విద్య పూర్తయిన తర్వాతే అసలైన జీవిత ప్రయాణం ప్రారంభమవుతుందని, ఇకపై ప్రతి నిర్ణయాన్ని బాధ్యతగా తీసుకుంటూ ముందుకు సాగాలని సూచించారు. చదువుకునే సమయంలో యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్ వంటి సోషల్ మీడియా డిస్ట్రాక్షన్లకు దూరంగా ఉండాలని, ప్రతిరోజూ ప్రణాళికాబద్ధంగా సమయం కేటాయించి చదివే క్రమశిక్షణ కలిగిన విద్యార్థులే గొప్ప విజయాలు సాధిస్తారని చెప్పారు. మన ప్రాంతంలో ప్రతిభకు కొదవ లేదని, క్రమశిక్షణతో కూడిన కృషి ఉంటే ఎవరైనా ఉన్నత స్థాయికి చేరుకోవచ్చన్నారు. ప్రభుత్వం విద్యా రంగంలో నాణ్యమైన విద్య, మెరుగైన మౌలిక సదుపాయాలు, పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్‌లు అందిస్తూ విద్యా ప్రమాణాలను పెంచుతోందని తెలిపారు. విద్యార్థులు ఐఐటీ, ఎంబీబీఎస్ వంటి తమ లక్ష్యాలను సాధించి భవిష్యత్తులో నక్షత్రాల్లా వెలగాలని ఆకాంక్షించారు.
ఈ కార్యక్రమంలో మార్చి--2026 పదో తరగతి పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెడల్, ప్రశంసా పత్రం, రూ.20 వేల నగదు బహుమతి అందజేశారు. జిల్లా వ్యాప్తంగా ఎంపికైన 224 మంది పదో తరగతి, 36 మంది ఇంటర్మీడియట్ ప్రతిభావంతులైన విద్యార్థులను ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రూప్ కుమార్, జిల్లా విద్యాశాఖ అధికారి ఆర్ బాలాజీ రావు, సమగ్ర శిక్ష ఏపీసి వెంకటసుబ్బయ్య, వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పర్యాటక అభివృద్ధికి 206.77కోట్ల విలువైన ప్రాజెక్టులు

**లోక్‌సభలో నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి**



నెల్లూరు( సింధూర దర్శిని) 20 జూలై నెల్లూరు జిల్లా ; ఆంధ్రప్రదేశ్‌లో పర్యాటక రంగానికి మౌలిక సదుపాయాల కల్పన, కేంద్ర ప్రభుత్వ నిధుల కేటాయింపు, ప్రాజెక్టుల పురోగతి, వివిధ పుణ్యక్షేత్రాల్లో పెరుగుతున్న భక్తుల రద్దీ వివరాలపై నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి లోక్‌సభలో అడిగిన ప్రశ్నలకు కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ సమాధానం ఇచ్చారు.శీతాకాల పార్లమెంటు సమావేశాల తొలి రోజైన సోమవారం లోక్‌సభలో కేంద్ర మంత్రి ఈ వివరాలను వెల్లడించారు. దేశవ్యాప్తంగా స్వదేశ్ దర్శన్ 2.0 కింద 53 ప్రాజెక్టులకు రూ.2,207.08 కోట్లు, ప్రసాద్ పథకం కింద 54 ప్రాజెక్టులకు రూ.1,726.74 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. స్వదేశ్ దర్శన్ 2.0ఆంధ్రప్రదేశ్‌లో పర్యాటక రంగం అభివృద్ధికి స్వదేశ్ దర్శన్ 2.0 కింద రూ. 127.40 కోట్ల ప్రాజెక్టులు మంజూరయ్యాయి.
సూర్యలంక బీచ్: 2025 మార్చి 29న రూ.97.52 కోట్ల ప్రాజెక్టుకు ఆమోదం తెలపగా, అందులో రూ.48.76 కోట్ల వ్యయానికి అనుమతి ఇచ్చారు. ఈ ప్రాజెక్టు కింద అరైవల్ ప్లాజా, షాపింగ్ స్ట్రీట్, పార్కింగ్, కెనాల్ ఎక్స్‌పీరియన్స్, బీచ్‌లో మౌలిక వసతుల కల్పన వంటి పనులు జరుగుతున్నాయి.అరకు-లంబసింగి-బొర్రా గుహలు: 2024 మార్చి 5న రూ.29.88 కోట్ల ప్రాజెక్టుకు ఆమోదం తెలపగా, రూ.14.94 కోట్ల వ్యయానికి అనుమతి ఇచ్చారు. ఇక్కడ బొర్రా గుహల అభివృద్ధి, గుహ ప్రవేశ ద్వారం, అరైవల్ ప్లాజా, సందర్శకుల కేంద్రం, గుహల్లో లైటింగ్, పార్కింగ్, మార్కెట్ స్ట్రీట్ అభివృద్ధి వంటి పనులు చేపడుతున్నారు.

### ప్రసాద్ పథకం

ఆధ్యాత్మిక పర్యాటకాన్ని ప్రోత్సహించేందుకు ప్రసాద్ పథకం కింద ప్రముఖ ఆలయాల్లో మౌలిక వసతులను అత్యాధునికంగా తీర్చిదిద్దుతున్నారు.సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం: 2022-23లో రూ.54.04 కోట్ల ప్రాజెక్టుకు ఆమోదం తెలపగా, రూ.27.37 కోట్ల వ్యయానికి అనుమతి ఇచ్చారు. ఇక్కడ యాత్రికుల సౌకర్య కేంద్రం, యాంఫీథియేటర్, యాగశాల, వంటశాల అభివృద్ధి, మల్టీపర్పస్ హాల్ నిర్మిస్తున్నారు. వీటితో పాటు ఘాట్ రోడ్డుపై వ్యూ పాయింట్లు, వాచ్ టవర్లు, 315 మీటర్ల డ్రైన్‌తో కూడిన కొత్త ఘాట్ రోడ్డు ప్రవేశ మార్గం, ఆగ్మెంటెడ్ రియాలిటీ మల్టీమీడియా సెంటర్, ఎలక్ట్రిక్ మినీ వ్యాన్లు, డోర్ ఫ్రేమ్ మెటల్ డిటెక్టర్లు , బ్యాగేజీ స్క్రీనింగ్ సౌకర్యాలు కల్పిస్తున్నారు.అన్నవరం దేవస్థానం: 2024-25లో రూ.25.33 కోట్ల ప్రాజెక్టుకు ఆమోదం తెలపగా, రూ.13.79 కోట్ల వ్యయానికి అనుమతి ఇచ్చారు. ఇందులో భాగంగా అన్నదానం డైనింగ్ హాల్, క్యూ కాంప్లెక్స్ వంటి పనులు జరుగుతున్నాయి. అలాగే సత్యగిరి కొండపై మరుగుదొడ్లు, తాగునీటి ఏటీఎం , సౌర విద్యుత్ దీపాలు, 0.5 ఎం ఎల్ డి సామర్థ్యంతో మురుగునీటి శుద్ధి కేంద్రం ఈవీ బగ్గీలు ఛార్జింగ్ స్టేషన్లు. అగ్నిమాపక, భద్రతా వ్యవస్థలు వంటివి ఏర్పాటు చేస్తున్నారు.

### ప్రాజెక్టుల అమలుపై కేంద్రం సమీక్ష

రాష్ట్రాల నుంచి పర్యాటక ప్రాజెక్టుల ప్రతిపాదనల స్వీకరణ నిరంతర ప్రక్రియ అని, ప్రాజెక్ట్ మార్గదర్శకాలు, నిధుల లభ్యత ఆధారంగా నిధులు కేటాయిస్తామని కేంద్రం స్పష్టం చేసింది. పథకాల అమలును నిరంతరం సమీక్షిస్తున్నట్లు తెలిపింది. ఐఐఎం రోహ్‌తక్ నివేదిక ప్రకారం.. ప్రసాద్ పథకం వల్ల పర్యాటక క్షేత్రాల వద్ద సౌకర్యాలు, ప్రయాణ సౌలభ్యం, భక్తుల సంతృప్తి గణనీయంగా పెరిగాయని వివరించారు.

### ప్రధాన పుణ్యక్షేత్రాల్లో భక్తుల రద్దీ

కేంద్ర పర్యాటక శాఖ వెల్లడించిన గణాంకాల ప్రకారం.. రాష్ట్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రాల్లో నమోదైన భక్తుల రద్దీ వివరాలను కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. అమరావతి శ్రీ అమరలింగేశ్వర స్వామి ఆలయం: ఈ క్షేత్రాన్ని 2022లో 4,73,620 మంది, 2023లో 4,81,506 మంది, 2024లో 6,28,149 మంది, 2025లో 6,25,126 మంది భక్తులు సందర్శించారు. 2026 జూన్ వరకు 3,45,126 మంది దర్శించుకున్నారు. శ్రీశైలం దేవస్థానం: శ్రీశైల క్షేత్రాన్ని 2022లో 39,77,510 మంది, 2023లో 39,57,032 మంది, 2024లో 69,03,564 మంది, 2025లో 62,40,665 మంది భక్తులు దర్శించుకున్నారు. 2026 జూన్ వరకు 17,03,266 మంది విచ్చేశారు.
సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం: ఈ ఆలయానికి 2022లో 36,76,656 మంది, 2023లో 48,11,939 మంది, 2024లో 56,05,595 మంది, 2025లో 62,55,671 మంది భక్తులు వచ్చారు. 2026 జూన్ వరకు 42,73,410 మంది సందర్శించారు.

### అన్నవరం ఆలయ పట్టణం

అన్నవరం క్షేత్రాన్ని 2024లో 49,76,491 మంది, 2025లో 55,73,669 మంది భక్తులు సందర్శించారు. 2026 జూన్ వరకు 39,01,569 మంది యాత్రికులు విచ్చేసినట్లు కేంద్ర ప్రభుత్వం సహా వెల్లడించింది.

# ఫ్యాన్లు ఏర్పాటుకు ఆర్థికసాయం

**మానవత్వంతో ఆర్థిక సాయం అందించిన ఆడిటర్ రామచంద్రరావు**

**అంగన్వాడి స్కూల్లో పిల్లల సౌకర్యం కొరకు ఫ్యాన్లు ఏర్పాటుకు ఆడిటర్ కృషి**

గూడూరు( సింధూర దర్శిని) 20 జూలై నెల్లూరు జిల్లా ; అంగన్వాడి స్కూల్ లో ఫ్యాన్లు ఏర్పాటుకు ఆడిటర్ రామచంద్రరావు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా రామచంద్రరావు మాట్లాడుతూ చిల్లకూరు మండల పరిధిలోని కడివేడు అంగన్వాడి సెంటర్లో ఫ్యాన్లు లేక ఉక్క పోతతో పిల్లలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కడివేడు టిడిపి సీనియర్ నాయకులు పెనుబోలు జానకి రామిరెడ్డి ద్వారా సమాచారం తెలుసుకున్న



బుధనం గ్రామానికి చెందిన ఆడిటర్ సురానేని రామచంద్రరావు మానవత్వంతో చిల్లకూరు ఎంపీడీవో కార్యాలయంలో ఐసిడిఎస్ సిడిపిఓ షేక్. మెహబూబి ఆధ్వర్యంలో సోమవారం అంగన్వాడి స్కూల్లో ఫ్యాన్లు ఏర్పాటుకు 5,000 వేలు రూపాయలు ఆర్థిక సాయం అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు దువ్వూరు రాజశేఖర్ రెడ్డి , ఓడూరు సతీష్ రెడ్డి , చిట్టేటి నారాయణ, తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# విద్యాశాఖలో విప్లవాత్మక మార్పులకు "షైనింగ్ స్టార్స్" నిదర్శనం

**258 మంది విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు ప్రధానం చేసిన మంత్రి**

**జిల్లా ఇన్‌చార్జి, రాష్ట్ర రిజిస్ట్రేషన్, రెవెన్యూ శాఖల మంత్రి అనగాని సత్యప్రసాద్**

**విద్యార్థుల ప్రతిభను గుర్తించి, ప్రోత్సహించడమే సమాజ ప్రగతికి అసలైన పునాది: జిల్లా కలెక్టర్**



తిరుపతి( సింధూర దర్శిని) 20 జూలై తిరుపతి జిల్లా ; విద్యాశాఖలో విప్లవాత్మక మార్పులకు షైనింగ్ స్టార్స్ నిదర్శనమని జిల్లా ఇన్‌చార్జి మరియు రాష్ట్ర రిజిస్ట్రేషన్, రెవెన్యూ శాఖల మంత్రి అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు. సోమవారం ఉదయం స్థానిక శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఇందిరా ప్రియదర్శిని ఆడిటోరియంలో నిర్వహించిన "షైనింగ్ స్టార్స్--2026" ప్రతిభా పురస్కారాల ప్రదానోత్సవ కార్యక్రమం అత్యంత వైభవంగా, విద్యార్థుల విజయోత్సాహంతో పండుగ వాతావరణంలో జరిగింది. తిరుపతి జిల్లా ఇన్‌చార్జి మంత్రి మరియు రాష్ట్ర రిజిస్ట్రేషన్, రెవెన్యూ శాఖల మంత్రి అనగాని సత్యప్రసాద్, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్, పాల్గొని ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పురస్కారాలు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి, రైల్వే కోడూరు, సూళ్లూరుపేట,ఎమ్మెల్యేలు ఆరణి శ్రీనివాసులు, అరవ శ్రీధర్, నెలవల విజయశ్రీ, జిల్లా విద్యాశాఖ అధికారి కె.వి.ఎన్. కుమార్, ఆర్.ఐ.ఓ గోపాల్ రెడ్డి, వివిధ కార్పొరేషన్ చైర్మన్లు నరసింహ యాదవ్, సి.ఆర్. రాజన్, సదాశివం, ప్రజాప్రతినిధులు, విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... విద్యావంతుడు, దూరదృష్టి కలిగిన నాయకుడు విద్యాశాఖ మంత్రిగా ఉంటే విద్యారంగంలో ఎంతటి మార్పులు సాధ్యమవుతాయో "షైనింగ్ స్టార్స్" కార్యక్రమమే ప్రత్యక్ష నిదర్శనమని పేర్కొన్నారు. ఒకప్పుడు దేశంలో అగ్రస్థానంలో ఉన్న రాష్ట్ర విద్యా వ్యవస్థ గత ప్రభుత్వ హయాంలో వెనుకబడిందని, అయితే ప్రస్తుతం విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యా రంగాన్ని సవాల్‌గా స్వీకరించి సంస్కరణలను వేగవంతంగా అమలు చేస్తున్నారని తెలిపారు. విద్యార్థుల ప్రతిభను వెలికితీయడం, ప్రభుత్వ పాఠశాలలను మరింత బలోపేతం చేయడం, నాణ్యమైన విద్య అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కిట్లు, నాణ్యమైన మధ్యాహ్న భోజన పథకం, ఇంటర్మీడియట్ విద్యార్థులకు భోజన పథకం పునరుద్ధరణ, 16,347 పోస్టులతో మెగా డీఎస్సీ వంటి కార్యక్రమాలు విద్యా రంగాన్ని మరింత బలోపేతం చేస్తున్నాయని వివరించారు.

విద్యార్థుల బంగారు భవిష్యత్తు కోసం పేరెంట్--టీచర్ సమావేశాలకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని, ఈ నెల 24న నిర్వహించే సమావేశాలకు ప్రతి తల్లిదండ్రి తప్పనిసరిగా హాజరుకావాలని పిలుపునిచ్చారు. ప్రపంచ స్థాయి అవకాశాలను అందిపుచ్చుకునేలా విద్యార్థులను తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్యను అందించేందుకు కట్టుబడి ఉందన్నారు. తిరుపతి ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి, అంతర్జాతీయ స్థాయి అవకాశాలు కల్పించే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. గతంలో ప్రతిభా పురస్కారాలు కొద్దిమంది విద్యార్థులకే పరిమితమయ్యేవని, ప్రస్తుతం ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు చెందిన అన్ని విభాగాల ప్రతిభావంతులైన 258 మంది విద్యార్థులను ఒకే వేదికపై సత్కరించడం విద్యారంగంలో సరికొత్త అధ్యాయానికి నాంది పలికిందని మంత్రి అభినందించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల ప్రతిభను గుర్తించి, ప్రోత్సహించడమే సమాజ అభివృద్ధికి అసలైన పునాది అని పేర్కొన్నారు. పిల్లల విజయానికి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు రెండు చక్రాల్లాంటి వారని, ఈ ఇద్దరి సమిష్టి కృషితోనే విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని తెలిపారు. ప్రతి విద్యార్థికి తనకంటూ ప్రత్యేకమైన ప్రతిభ, వ్యక్తిత్వం ఉంటుందని, పక్కింటి పిల్లలతో గానీ, ఇతరులతో గానీ పోల్చడం ద్వారా వారి ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీయవద్దని తల్లిదండ్రులకు సూచించారు. మార్కులే జీవిత విజయానికి కొలమానం కాదని, మంచి వ్యక్తిత్వం, నైపుణ్యాలు, క్రమశిక్షణ కూడా అంతే ముఖ్యమని అన్నారు. విద్యార్థులు చిన్న లక్ష్యాలతో సరిపెట్టుకోకుండా పెద్ద కలలు కనాలని, "నక్షత్రాలను లక్ష్యంగా పెట్టుకుంటే కనీసం మేఘాల వరకైనా చేరుకుంటారు" అనే సూక్తిని గుర్తు చేశారు. ప్రపంచ స్థాయి అవకాశాలను అందుకునేలా తమ ప్రతిభను అభివృద్ధి చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఇటీవల అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి వెళ్లిన భారతీయ వ్యోమగామి శుభాంశు శుక్లాను తాను స్వయంగా కలిసిన అనుభవాన్ని పంచుకున్న కలెక్టర్, అలాంటి గొప్ప వ్యక్తులను ఆదర్శంగా తీసుకుని విద్యార్థులు తమ లక్ష్యాల సాధనలో ముందుకు సాగాలని సూచించారు. తన చిన్ననాటి నాసా కల, వైద్య విద్య, అనంతరం సివిల్ సర్వీసెస్ వరకు సాగిన ప్రయాణాన్ని వివరిస్తూ, విద్యార్థుల ఆసక్తులను గుర్తించి తల్లిదండ్రులు సరైన దిశలో ప్రోత్సహించాలని కోరారు. ఈ రోజు వేదికపై మెరిసిన ప్రతి "షైనింగ్ స్టార్" వెనుక ఒక ఉపాధ్యాయుడి కృషి దాగి ఉందని కలెక్టర్ కొనియాడారు. విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడం, ఉన్నత లక్ష్యాల వైపు నడిపించడం గురువుల ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు. చదువుతో పాటు క్రీడలు, సంగీతం, కళలు వంటి పాఠ్యేతర కార్యక్రమాల్లోనూ విద్యార్థులు పాల్గొనాలని సూచించారు. ఇవి ఒత్తిడిని తగ్గించి వ్యక్తిత్వ వికాసానికి దోహదపడతాయని తెలిపారు. తాను సివిల్స్‌కు సిద్ధమవుతున్న సమయంలో కూడా క్రీడలు, ఇతర అభిరుచులకు సమయం కేటాయించడం వల్ల మానసిక ఒత్తిడిని అధిగమించగలిగానని వివరించారు.కార్యక్రమంలో ప్రతిభ కనబరిచిన 258 మంది విద్యార్థులకు "షైనింగ్ స్టార్స్--2026" పురస్కారాలు, చెక్కులు, జ్ఞాపికలు, ప్రశంసాపత్రాలు అందజేసి ఘనంగా సత్కరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమం నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో ప్రతిభను వెలికితీసి, వారిని మరింత ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లే దిశగా కృషి చేస్తోందని రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న విద్యా సంస్కరణలకు ప్రతీకగా నిలిచిందని విద్యార్థులు, తల్లిదండ్రులు వారి యొక్క అభిప్రాయాలను వ్యక్త పరిచారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యా శాఖ అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# పార్క్ స్థలాలు ఆక్రమిస్తే చర్యలు తప్పవు

**పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ**

**చిల్డ్రన్స్ పార్కుకు ఆధునిక హంగులు**

**మూడు నెలల్లో స్కై డ్రైవ్, జిప్ లైన్, సైక్లింగ్ ట్రాక్**

నెల్లూరు( సింధూర దర్శిని) 20 జూలై నెల్లూరు జిల్లా ; నెల్లూరు రూరల్ పరిధిలోని చిల్డ్రన్స్ పార్కును రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ సోమవారం పరిశీలించారు. పార్కు ఆధునీకరణకు రూపొందించిన మాస్టర్ ప్లాన్‌ను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. చిన్నారుల కోసం ఆధునిక ఆట పరికరాలు, అడ్వెంచర్ యాక్టివిటీస్‌తో పాటు స్కై డ్రైవ్, జిప్ లైన్, సైక్లింగ్ ట్రాక్‌ను మూడు నెలల్లో ఏర్పాటు చేయాలని ఆదేశించారు.మంత్రి కి టీడీపీ అధికారప్రతినిధి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి,నాయకులు, పార్కు అసోసియేషన్ సభ్యులు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ గతంలో డంపింగ్ యార్డు స్థలంలో చిల్డ్రన్స్ పార్కును ఏర్పాటు చేశారని, ఇప్పుడు గ్రీన్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో రాజమండ్రి పార్కు తరహాలో తీర్చిదిద్దనున్నట్లు తెలిపారు. పార్కు నిర్వహణను అసోసియేషన్‌కే అప్పగిస్తామని చెప్పారు. లేఅవుట్లలో పార్కులకు కేటాయించిన స్థలాలను ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇప్పటికే పలు చోట్ల ప్రహరీ గోడలు నిర్మించామని, ప్రభుత్వ స్థలాల ఆక్రమణలపై సమాచారం అందితే వెంటనే చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా నగరంలోని అన్ని పార్కులను దశలవారీగా ఆధునీకరిస్తామని చెప్పారు.కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పార్కుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. రూ.350 కోట్ల విలువైన కార్పొరేషన్ స్థలాలను కాపాడామని తెలిపారు. మంత్రి నారాయణ కృషితో చిల్డ్రన్స్ పార్కు ఆధునిక సౌకర్యాలతో అభివృద్ధి చెందుతుందని, రాజధాని అభివృద్ధి పనుల్లో బిజీగా ఉన్నప్పటికీ నెల్లూరుపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నందన్, మేయర్ దేవరకొండ సుజాత, నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తాళ్లపాక అనూరాధ, మాజీ జడ్పీటీసీ విజేతా రెడ్డి, కార్పొరేటర్ గణేశం బాలకృష్ణ, టీడీపీ నాయకులు పెంచల్ చౌదరి, డీవీఎస్ గిరి, పార్కు అసోసియేషన్ అధ్యక్షుడు కొట్టే రామ్మూర్తి, కార్యదర్శి పెద్ద పెంచలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

# అర్జీదారుల సమస్యలను వేగవంతంగా పరిష్కరించండి

**జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా**



నెల్లూరు( సింధూర దర్శిని) 20 జూలై నెల్లూరు జిల్లా ; జిల్లాలోని సుదూర ప్రాంతాల నుంచి తమ సమస్యలు పరిష్కార మవుతాయనే ఆశతో వచ్చే అర్జీదారుల పట్ల అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలి. ప్రతి అర్జీని క్షేత్రస్థాయిలో సమగ్రంగా పరిశీలించి అర్జీదారుడు సంతృప్తి చెందే విధంగా నిర్ణీత గడువులోపు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లాతో పాటు జిల్లా జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు, డీఆర్వో విజయకుమార్, ఐటిడీఏ ప్రాజెక్టు అధికారి శ్రీనివాసరావు, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ డిప్యూటీ డైరెక్టర్ నాగశేఖర్ తదితరులు ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా మాట్లాడుతూ, ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో క్షుణ్ణం గా పరిశీలించి, పారదర్శకంగా విచారణ నిర్వహించి అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలని ఆదేశించారు. పెండింగ్ బియాండ్ ఎస్ఎల్ఏ, రీ-ఓపెనింగ్‌కు ఆస్కారం లేకుండా నాణ్యతతో సమస్యలను పరిష్కరించాలని సూచించారు.జిల్లాలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సిటిజన్ ఫీడ్‌బ్యాక్ క్యూఆర్ కోడ్ ను అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రజా ఫిర్యాదుల పరిష్కార కేంద్రాలు, పౌర సేవా కేంద్రాల్లో తప్పనిసరిగా ప్రదర్శించాలని సూచించారు. ఫిర్యాదుదారులు క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి తమ సమస్యల పరిష్కారంపై ఫీడ్‌బ్యాక్ అందించేలా అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. ప్రజల నుంచి అందే ఫీడ్‌బ్యాక్‌ను ఎప్పటికప్పుడు పరిశీలించి సేవల నాణ్యతను మరింత మెరుగుపరిచే చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజలకు పారదర్శకమైన, జవాబుదారీతనంతో కూడిన సేవలు అందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని కలెక్టర్ తెలిపారు.

పీజీఆర్ఎస్‌కు వచ్చే అర్జీదారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా జిల్లా యంత్రాంగం ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. ప్రత్యేక క్యూ లైన్లు, తాగునీటి సదుపాయం, ఉచిత భోజన ఏర్పాట్లు కల్పించింది. రెవెన్యూ సంబంధిత సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయడంతో పాటు, అర్జీదారులకు అవసరమైన ప్రాథమిక వైద్య సేవలు అందుబాటులో ఉండేలా ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అర్జీదారుల సమస్యలపై సకాలంలో పరిష్కారం చూపాలి

**జిల్లా రెవిన్యూ అధికారి జి.నరసింహులు**

తిరుపతి( సింధూర దర్శిని) 20 జూలై తిరుపతి జిల్లా ; ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి జి ఆర్ ఎస్) కార్యక్రమంలో వచ్చిన అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపాలని జిల్లా రెవిన్యూ అధికారి జి.నరసింహులు సంబంధిత అధికారు లను ఆదేశించారు. సోమవారం ఉదయం జిల్లా కలెక్టరేట్ నందు ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి జి ఆర్ ఎస్) కు వచ్చిన అర్జీదారులకు గౌరవప్రదంగా కుర్చీల ఏర్పాటుతో, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులకు త్రాగునీటి సౌకర్యం, మెడికల్ క్యాంప్, గ్రామాల నుండి వచ్చు అర్జీదారులకు టి సరఫరా తదితర సౌకర్యాలను కల్పించి వారి సమస్యలను సావధానంగా వింటూ అర్జీలు స్వీకరించారు.ఈ సందర్భంగా పీ జి ఆర్ ఎస్ లో వచ్చిన అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపాలని అర్జీదారుల సమస్యలపై నిర్లక్ష్యం వహించరాదని తెలిపారు. పెండింగ్ బియాండ్ ఎస్ఎల్ఏ ఓపెనింగ్ లేకుండా అర్జిదారుడు సంతృప్తి చెందేలా అర్జీలకు పరిష్కారం చూపాలన్నారు. పీ జి ఆర్ ఎస్ లో వచ్చు అర్జీలపై నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. స్పెషల్ డిప్యూటీ కల్లెక్టర్లు శివశంకర్ నాయక్, భరత్ నాయక్, రోజ్ మాండ్ లతో కలసి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి వినతులను స్వీకరించి, ఆన్లైన్ నమోదుతో సిబ్బంది రసీదులు అందించారు.

శాఖల వారీగా అర్జీల వివరాలు: రెవిన్యూ- 261, పంచాయితీ రాజ్- 35, హోం శాఖ -21, సర్వే శాఖ -21, సెర్ప్-20, మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్- 20, స్కూల్ ఎడ్యుకేషన్- 9, వ్యవసాయ శాఖ -6, విద్యుత్ శాఖ -6, జల వనరుల శాఖ- 5, రిజిస్ట్రేషన్ శాఖ -4, ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్- 4, సెకండరీ హెల్త్- 3, ఆర్టిసి -3, హార్టికల్చర్- 3, సివిల్ సప్లైస్ -3, ఎండోమెంట్- 2, కార్మిక శాఖ- 2, రూరల్ డెవలప్మెంట్ -2, స్వర్ణ వార్డు స్వర్ణ గ్రామం -2, ఆర్ అండ్ బి -2, సోషల్ వెల్ఫేర్ -2, ఫ్యామిలీ వెల్ఫేర్- 2, రుయా- 1, సివిల్ సప్లైస్ కార్పోరేషన్- 1, ట్రైబల్ వెల్ఫేర్- 1, బిసి వెల్ఫేర్ -1, ఎస్ సి కార్పోరేషన్ -1, పరిశ్రమల శాఖ -1, ఎంప్లాయ్మెంట్- 1, మైనారిటీ వెల్ఫేర్- 1, చెరుకు పరిశ్రమ -1 మొత్తం 446 అర్జీలు రావడం జరిగిందని, సంబంధిత అధికారులు అందరు సదరు అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి వేగవంతంగా పరిష్కరించాలని స్పందనకు హాజరయిన వివిధ శాఖలకు సంబందించిన జిల్లా అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.









# ఆశీర్వదించండి - అండగా ఉండాలి

## వైసిపి ప్రముఖులను కలిసిన గూడూరు సమన్వయకర్త బూదూరు గురవయ్య

గూడూరు (సింధూరదర్శిని) 20 జూలై నెల్లూరు జిల్లా; గూడూరు నియోజకవర్గం వైసిపి నూతన సమన్వయకర్తగా బూదూర గురవయ్యను వైసీపీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి ఆశీర్వాదంతో ఉమ్మడి నెల్లూరు జిల్లా వైసీపీ అధ్యక్షులు కాకాని గోవర్ధన్ రెడ్డి ఆమోదంతో యద్దల నరేంద్రరెడ్డి ఆశీస్సులతో నియమించారు. ఈ సంద ర్భంగా సమన్వయకర్త గురవయ్య సోమవారం పుంగ నూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని, ఎమ్మెల్సీ మేరిగా మురళీధర్, వైసిపి సీనియర్ నాయకులు ఎల్లసిరి గోపాల్‌రెడ్డి, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, బత్తిన విజయ్‌కుమార్, బొమ్మిడి శ్రీనివాసులు, మీరా రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి, పూలబొకే అందజేసి కృతజ్ఞతలు తెలియజేసి, ఆశీర్వాదం తీసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేగపూడి కృష్ణారెడ్డి ,దేగపూడి వేణు రెడ్డి, మహేంద్ర యాదవ్ ,అశోక్ యాదవ్, అట్టల శ్రీనివాసుల రెడ్డి , బల్లి వెంకటేశ్వర్లు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# ప్రమాద భీమా కార్మికులకు పదిలక్షలు ప్రభుత్వం ప్రకటించాలి

## ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు డి.పి పోలయ్య డిమాండ్




గూడూరు( సింధూరదర్శిని) 20 జూలై నెల్లూరు జిల్లా; భారత కార్మిక సంఘాల సమైఖ్య , బిల్డింగ్ కన్-స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కార్యాలయం నుండి భవన నిర్మాణ కార్మికులు ర్యాలీ నిర్వహించి బస్టాండ్ సెంటర్లో రాస్తా రోకో చేసి, అనంతరం ర్యాలీగా బయల్దేరి తహసీల్దారు కార్యాలయం వద్ద ధర్నా చేసి తహసీల్దారుకి వినతి పత్రం సమర్పించారు. ఆ ధర్నాను ఉద్యేశించి ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు డి.పి పోలయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో భవన నిర్మాణ రంగంపై ఆధారపడి 36 రకాల వృత్తులు కలిగిన కార్మికులు పనిచేస్తూ తమ కుటుంబాల్ని పోషిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ బోర్డులో ఉన్న సంక్షేమ పథకాలు పూర్తి స్థాయిలో అమలు చేయకుండా సహజ మరణం పొందితే రూ.80000 ప్రసుతికి రూ. 20,000 వివాహానికి 20వేలు మాత్రమే ప్రకటించారు ప్రమాదవశాత్తు మరణిస్తే కనీసం రూపాయి కూడా ఇవ్వటం లేదు పక్క రాష్ట్రం తెలంగాణలో ప్రమాదవశాత్తు మరణిస్తే 10 లక్షలు సహజ మరణం పొందితే రెండు లక్షలు ప్రసుతి కింద రూ. 30,000 వివాహనికి రూ.30000 లు ఇతర రాష్ట్రాల్లో పెన్షన్లు సైతం మంజూరు చేస్తున్నారు. కార్మికుల పిల్లలు చదువుల కోసం వివిధ రాష్ట్రాలు చదువును బట్టి స్కాలర్షిప్లు ఇస్తున్నారు. మన రాష్ట్రంలో ఎన్నికల ముందు భవన నిర్మాణ కార్మికులకు హామీలు ఇచ్చిన అమలు చేయడంలో చిత్తశుద్ధి కొరబడింది. ప్రభుత్వం తక్షణమే భవన నిర్మాణ కార్మికులకు ప్రమాద బీమా కింద పది లక్షలు కార్మికుల కుటుంబానికి ఇవ్వాలి నిర్మాణ స్థలంలో చనిపోతే కార్డుతో నిమిత్తం లేకుండా ప్రమాద భీమా వర్తింప చేయాలి. భవన నిర్మాణ కార్మికుడు సహజ మరణం పొందితే వారి కుటుంబానికి రెండు లక్షలు ఇవ్వాలి, భవన నిర్మాణ కార్మికులకు ఈఎస్ఐ పెన్షన్ సౌకర్యం కల్పించాలి, భవన నిర్మాణ కార్మికులకు వివాహ కానుక కింద లక్ష రూపాయలు, ప్రసుతి 50,000 పిల్లల సంరక్షణ కొరకు 10000 మంజూరు చేయాలి, కార్మికుని శ్రమ సామర్థ్యాన్ని బట్టి టూల్ కిట్ కింద ?20,000 ఇవ్వాలి , భవన నిర్మాణ కార్మికుల పిల్లల చదువులకయ్యు ఖర్చును బట్టి స్కాలర్షిప్లు మంజూరు చేయాలి. 50 సంవత్సరాలు దాటిన ప్రతి కార్మికునికి నెలకు 5000 పెన్షన్ ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున కార్మికులను కూడగట్టుకొని ఉద్యమిస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అనంతరం తహసీల్దారు కి వినతి పత్రం సమర్పించారు. పై సమస్యలను జిల్లా కలెక్టరు కి సిఫారసు చేయవలసిందిగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బి సి డబ్ల్యు సి జిల్లా కార్యదర్శి యం. అనీల్, ఐ ఎఫ్ టి యు నాయకులు దేగా శ్రీనివాసులు, పి వెంకట రమణయ్య, పి పోలయ్య, సుధాకర్, క్రిష్ణయ్య, వెంకటేశ్వర్లు, రత్నయ్య పాల్గొన్నారు.

# తెలుగు భాష, సంస్కృతి వైభవానికి రెండు ప్రతిష్ఠాత్మక ఉత్సవాలు

**జూలై 25-26న 'ఆంధ్రప్రదేశ్ తెలుగు మహోత్సవం' - ఆగస్టు 8-9న 'అమరావతి చిత్రకళా వీధి'**

**కళాకారులు, రచయితలు, ప్రజలందరూ భాగస్వాములు కావాలి**

**రాష్ట్ర సృజనాత్మకత, సాంస్కృతిక సమితి ఛైర్‌పర్సన్ తేజస్వి పొడపాటి**

విజయవాడ, (సింధూర దర్శిని):రాష్ట్రంలో తెలుగు భాష, సాహిత్యం, కళలు, సంస్కృతికి పునర్వైభవం తీసుకు రావడమే లక్ష్యంగా రాష్ట్ర సృజనాత్మకత మరియు సాంస్కృతిక సమితి ఆధ్వర్యంలో రెండు ప్రతిష్టాత్మక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర సృజనాత్మకత, సాంస్కృతిక సమితి ఛైర్‌పర్సన్ తేజస్వి పొడపాటి తెలిపారు. విజయవాడ ఘంటసాల వెంకటేశ్వరరావు ప్రభుత్వ, నృత్య సంగీత కళాశాలలో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఛైర్‌పర్సన్ తేజస్వి పొడపాటి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే సాంస్కృతిక రాజధానిగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. ఈ దిశగా జూలై 25, 26 తేదీలలో ఉండవల్లి గుహల ప్రాంగణంలో 'ఆంధ్రప్రదేశ్ తెలుగు మహోత్సవం'ను అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. తెలుగు భాషను కేవలం మాట్లాడే భాషగా కాకుండా, భావితరాలకు వారసత్వంగా అందించే లక్ష్యంతో ఈ మహోత్సవాన్ని రూపొందించినట్లు తెలిపారు. రెండు రోజుల పాటు జరిగే ఈ ఉత్సవంలో 'సూర్యోదయ సుప్రభాతం' సంగీత




కార్యక్రమం, 'ఆమెమాట - అక్షరబాట', కవి సమ్మేళనాలు, 'అమ్మమ్మ కథల ముచ్చట్లు', 'నెక్స్ట్ జెన్ తెలుగు' యువతతో చర్చలు, 'నవస్వరం' ప్యానెల్ డిస్కషన్లు, తపాలా శాఖ సహకారంతో పూర్తిగా తెలుగులో పోస్టు కార్డులు రాసే వినూత్న కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆగస్టు 8, 9 తేదీలలో గుంటూరు విద్యానగర్ రింగ్ రోడ్డులో 'అమరావతి చిత్రకళా వీధి' పేరుతో ఓపెన్ ఎయిర్ ఆర్ట్ ఫెస్టివల్ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. గత ఏడాది రాజమండ్రిలో 550 మంది కళాకారులతో విజయవంతంగా నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని ఈసారి 800 స్టాల్స్‌తో మరింత విస్తృతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర చిత్రకారులు తమ ప్రతిభను ప్రదర్శించేందుకు స్వరాష్ట్రంలోనే విశాల వేదిక కల్పించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని చెప్పారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ మంత్రి నారా లోకేష్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేష్‌లు ప్రోత్సాహంతో ఈ కార్యక్రమాలను రూపొందించినట్లు తేజస్వి పొడపాటి పేర్కొన్నారు. జూలై 26 సాయంత్రం జరిగే తెలుగు మహోత్సవం ముగింపు సభకు మాజీ ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్య నాయుడు, కేంద్ర మంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర మంత్రి కందుల దుర్గేష్ తదితర ప్రముఖులు హాజరుకానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాలు కేవలం ప్రభుత్వ నిర్వహణలో జరిగేవి మాత్రమే కాకుండా, కళాకారులు, రచయితలు, సాహితీవేత్తలు, సాంస్కృతిక సంస్థలు, యువత, ప్రజలందరూ భాగస్వాములై తెలుగు సంస్కృతి పరిరక్షణకు తోడ్పడాలని తేజస్వి పొడపాటి పిలుపునిచ్చారు.

# హత్యాయత్నం కేసులో ఇద్దరు నిందితులకు శిక్ష

తిరుపతి( సింధూర దర్శిని) 20 జూలై తిరుపతి జిల్లా ; తిరుపతి అలిపిరి పోలీస్ స్టేషన్‌లో నమోదైన మహిళపై అత్యాచార యత్నం, హత్యాయత్నం కేసులో ఇద్దరు నిందితులకు చిత్తూరు ఆరవ అదనపు జిల్లా జడ్జి 3 సంవత్సరాల 6 నెలల కఠిన కారాగార శిక్షతో పాటు ఒక్కొక్కరికి రూ.500/- జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు. తిరుపతి పట్టణం ఎర్రమిట్ట ప్రాంతానికి చెందిన ఆర్. రాజమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు, ఆమె కుమార్తె భవాని (24)పై 27-05-2017 తేదీన సాయంత్రం సమయంలో తిరుపతి పట్టణంలోని ఎస్వీఆర్ఆర్‌జీజీ ఆసుపత్రి నుండి ఇస్కాన్ టెంపుల్ వెళ్లే మార్గంలో నిర్మాణంలో ఉన్న భవనం వద్ద ఇద్దరు వ్యక్తులు దాడి చేశారు. కత్తితో బెదిరించి బలవంతంగా ఆటోలో ఎక్కించుకుని నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లి ఇనుప రాడ్‌తో దాడి చేసి, ఆమెపై లైంగిక దాడికి పాల్పడేందుకు యత్నించినట్లు ఫిర్యాదు నమోదైంది. ఈ మేరకు అప్పటి అలిపిరి పోలీస్ స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్ పి. మల్లికార్జున రెడ్డి జతీ.చీశీ.137/2017లో భారతీయ శిక్షాస్మృతి సెక్షన్లు 307, 376 తీ/ష 511 IPC కింద కేసు నమోదు చేసి, సమగ్ర దర్యాప్తు నిర్వహించి చార్జిషీట్‌ను న్యాయస్థానంలో దాఖలు చేశారు. అనంతరం ఈ కేసు ఎస్.సి. నెం.348/2017గా చిత్తూరు ఎ× అదనపు జిల్లా జడ్జి న్యాయస్థానంలో విచారణకు వచ్చింది. విచారణ సందర్భంగా ప్రాసిక్యూషన్ సమర్పించిన సాక్ష్యాధారాలు, సాక్షుల వాంగ్మూలాలను పరిశీలించిన న్యాయస్థానం నిందితులు ఏ. వెంకటేష్ ఏ కుక్కలోడు (31), శివజ్యోతి నగర్, అయ్యప్ప కాలనీ, తిరుపతి మరియు టీ. శశి ఏ శశికుమార్ ఏ కుమార్ రాజా (40), సూరయ్యకట్ట, కేటీ రోడ్, తిరుపతిపై నేరం రుజువైనట్లు నిర్ధారించింది.

దీనితో, 20-07-2026న సీఆర్‌పీసీ సెక్షన్ 235(2) ప్రకారం భారతీయ శిక్షాస్మృతి సెక్షన్ 376 r/w 511 IPC కింద ఇద్దరు నిందితులకు 3 సంవత్సరాల 6 నెలల కఠిన కారాగార శిక్ష, ఒక్కొక్కరికి రూ.500/- జరిమానా, జరిమానా చెల్లించని పక్షంలో రెండు వారాల సాధారణ కారాగార శిక్ష విధిస్తూ తీర్పు వెలువరించారు. ఈ కేసులో సమర్థవంతంగా దర్యాప్తు చేసిన బృందం అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎం. బాలాజీ , కోర్టు విధుల్లో సహకరించిన లైజన్ ఆఫీసర్ హెచ్‌సీ బి. గిరీష్ బాబు (ఎజ-3930), కోర్టు హెడ్ కానిస్టేబుల్ జి. నాగరాజు (HC-239), కేసు దర్యాప్తు నిర్వహించి చార్జిషీట్ దాఖలు చేసిన అప్పటి సబ్ ఇన్‌స్పెక్టర్ పి. మల్లికార్జున రెడ్డి , అలాగే దర్యాప్తు పర్యవేక్షణ చేసిన అలిపిరి పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ శ్రీ రామకిషోర్ సేవలను తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు సందేశం ఇస్తూ, మహిళలపై జరిగే లైంగిక దాడులు, అత్యాచార యత్నాలు, వేధింపులు వంటి నేరాలపై తిరుపతి జిల్లా పోలీసులు పూర్తిస్థాయిలో కఠిన చర్యలు తీసుకుంటారని స్పష్టం చేశారు. మహిళల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ ప్రతి కేసును శాస్త్రీయ ఆధారాలతో, నాణ్యమైన దర్యాప్తుతో విచారించి నిందితులకు చట్టపరంగా కఠిన శిక్షలు పడేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజలు ఎలాంటి నేరం జరిగినా భయపడకుండా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని, బాధితులకు న్యాయం చేయడం, నిందితులను చట్టం ముందు నిలబెట్టడం తిరుపతి జిల్లా పోలీసుల ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు. మహిళల భద్రత కోసం సమాజంలోని ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించి సురక్షితమైన సమాజ నిర్మాణానికి భాగస్వాములు కావాలని జిల్లా ఎస్పీ పిలుపునిచ్చారు.

# డాక్టర్ యుగందర్ ను సన్మానించిన పీహెచ్‌సీ వైద్య బృందం




చాపాడు (సింధూర దర్శిని) 20 జూలై కడప జిల్లా ; నూతన జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారిగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ పి. యుగంధర్ ,ఎంబీబీఎస్, ఎంఎస్ (ఆర్థో) ని నక్కలదిన్నె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు, సిబ్బంది మరియు వైద్య బృందం మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా కడప వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. గతంలో మచిలీపట్నం జిల్లా డీఎంహెచ్‌ఓగా సమర్థవంతంగా సేవలందించిన డాక్టర్ యుగందర్ ఇటీవల కడప జిల్లాకు బదిలీపై వచ్చి నూతన బాధ్యతలు చేపట్టిన సందర్భంగా, ఆయనకు శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియాజేశారు . ఈ సందర్భంగా వైద్య బృందం మాట్లాడుతూ, డాక్టర్ పి. యుగందర్ నాయకత్వంలో కడప జిల్లాలో ప్రజారోగ్య సేవలు మరింత బలోపేతం కావాలని, ప్రభుత్వ వైద్య సేవలు ప్రజలకు మరింత చేరువ అవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజల ఆరోగ్య సంక్షేమమే లక్ష్యంగా ఆయన విశిష్ట సేవలు అందించాలని ఆకాంక్షిస్తూ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నక్కలదిన్నె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పి. ఓబులేసు, ఆరోగ్య విస్తరణ అధికారి యం.రాఘవయ్య, డిప్యూటి హెచ్ ఈ ఓ జయ ప్రకాశ్, సూపర్ వైజర్ ప్రసాద్, పాటు పీహెచ్‌సీ వైద్య, పారామెడికల్ మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# గుంటూరులో చికిత్స పొందుతున్న మందపాటి చంద్రశేఖర్‌ను పరామర్శించిన ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ

గుంటూరు (సింధూర దర్శిని) : వైజాగ్‌లో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి గుంటూరులోని ఆదిత్య ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నరసరావుపేట అమూల్య నర్సింగ్ హోమ్ మేనేజర్ మందపాటి చంద్రశేఖర్‌ను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు పరామర్శించారు. ఈ సందర్భంగా ఆదిత్య ఆసుపత్రి ఛైర్మన్ డాక్టర్ పాకనాటి కృష్ణ స్రవంత్‌ను కలిసి చంద్రశేఖర్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయనకు అందుతున్న వైద్య చికిత్సపై వైద్యులతో చర్చించి, మెరుగైన వైద్యం అందించాలని సూచించారు.

# ముడి చమురుకు మళ్లీ రెక్కలు..

**90 డాలర్ల మార్క్ దాటిన బ్యారెల్ ధర**

**90 డాలర్ల మార్క్ దాటిన బ్రెంట్ క్రూడ్**


**అమెరికా-ఇరాన్ ఉద్రిక్తతల ప్రభావం**

**హర్మూజ్ జలసంధిపై సరఫరా ఆందోళనలు**

**ఎంసీఎక్స్‌లో రూ.8,120కు క్రూడ్**

**వరుస సైనిక చర్యలతో మార్కెట్‌లో కలవరం**

**ధరలు మరింత బలపడే అవకాశముందన్న నిపుణులు**



అమెరికా-ఇరాన్ మధ్య మళ్లీ ఉద్రిక్తతలు పెరగడంతో అంతర్జాతీయ ముడి చమురు ధరలు ఒక్కసారిగా ఎగిశాయి. సోమవారం బ్రెంట్ క్రూడ్ ధర బ్యారెల్‌కు 90 డాలర్ల మార్క్‌ను దాటింది. హర్మూజ్ జలసంధి మీదుగా చమురు సరఫరాలకు అంతరాయం కలగొచ్చనే ఆందోళనతో మార్కెట్లలో కొనుగోళ్లు పెరిగాయి. దీంతో గత రెండు రోజులుగా చమురు ధరలు వరుసగా ఎగబాకుతున్నాయి.
బ్రెంట్ క్రూడ్ ధర సోమవారం దాదాపు మూడు శాతం పెరిగి బ్యారెల్‌కు 90 డాలర్లను దాటింది. అంతకుముందు ట్రేడింగ్ సెషన్‌లో కూడా ఇదే స్థాయిలో పెరుగుదల నమోదైంది. అమెరికా వెస్ట్ టెక్సాస్ ఇంటర్మీడియట్ (డబ్ల్యూటీఐ) క్రూడ్ కూడా 3.5 శాతానికి పైగా పెరిగి బ్యారెల్‌కు 85.39 డాలర్ల వద్ద ట్రేడైంది.దేశీయంగా మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ (ఎంసీఎక్స్)లో ఆగస్టు క్రూడ్ ఫ్యూచర్స్ ధరలు కూడా జోరందుకున్నాయి. ఉదయం ట్రేడింగ్‌లో బ్యారెల్‌కు రూ.210 పెరిగి రూ.8,120 ఇంట్రాడే గరిష్ఠ స్థాయికి చేరాయి. అంతర్జాతీయ మార్కెట్ల ప్రభావమే దేశీయ ధరలపైనా కనిపించింది. వారాంతంలో అమెరికా, ఇరాన్ మధ్య సైనిక చర్యలు మరింత తీవ్రం కావడం మార్కెట్లను కలవరపరిచింది. ఇరు దేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం అమల్లో లేదని టెహ్రాన్ ప్రకటించడం పరిస్థితిని మరింత ఉద్రిక్తంగా మార్చింది. అమెరికా సెంట్రల్ కమాండ్ వరుసగా తొమ్మిదో రోజు ఇరాన్‌కు చెందిన లక్ష్యాలపై దాడులు నిర్వహించినట్లు సోమవారం ప్రకటించింది. వాణిజ్య నౌకలు, పౌర నౌకలపై దాడులకు తెగబడుతున్న ఇరాన్ సైనిక సామర్థ్యాన్ని బలహీనపర్చడమే తమ లక్ష్యమని తెలిపింది. మరోవైపు హర్మూజ్ జలసంధిలో నాలుగు నౌకలను అడ్డుకున్నట్లు ఇరాన్ నౌకాదళం వెల్లడించింది. వాటిలో రెండు ప్రమాదాలకు గురికాగా, మరో రెండు వెనక్కి వెళ్లిపోయినట్లు సమాచారం. ప్రస్తుత పరిస్థితుల్లో ముడి చమురు ధరలు సమీప కాలంలో బలంగానే కొనసాగే అవకాశం ఉందని మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు. పశ్చిమాసియా ఉద్రిక్తతలు కొనసాగితే ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని చెబుతున్నారు. అయితే ధరలు ఇప్పటికే గణనీయంగా పెరగడంతో మధ్య మధ్యలో స్వల్ప స్థిరీకరణ కూడా కనిపించవచ్చని విశ్లేషిస్తున్నారు.

# ప్రతి 10 మంది భారతీయుల్లో 9 మందికి కొలెస్ట్రాల్ సమస్య.. ఐసీఎంఆర్ స్టడీలో షాకింగ్ నిజాలు!

**పురుషులతో పోలిస్తే మహిళల్లోనే ఈ ముప్పు అధికమని వెల్లడి - 30-39 ఏళ్ల యువతలోనే కొలెస్ట్రాల్ సమస్యలు తీవ్రం**

**ఆరోగ్యంగా ఉన్న వారిలోనూ 40 శాతం మందికి అసాధారణ లిపిడ్ స్థాయిలు**

**పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో దాదాపు సమానంగా వ్యాప్తి**

భారతీయుల ఆరోగ్యంపై ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్-ఇండియా డయాబెటిస్ (ఐసీఎంఆర్-INDIAB) నిర్వహించిన జాతీయ స్థాయి అధ్యయనంలో అత్యంత ఆందోళనకరమైన విషయాలు వెలుగులోకి వచ్చాయి. దేశంలో ప్రతి 10 మంది వయోజనుల్లో దాదాపు 9 మంది (87.3 శాతం) ఏదో ఒక రకమైన 'డైస్లిపిడెమియా'తో బాధపడుతున్నారని ఈ సర్వే తేల్చింది. డైస్లిపిడెమియా అంటే రక్తంలో కొవ్వుల (లిపిడ్స్) నిష్పత్తి అసాధారణంగా ఉండటం. సాధారణ భాషలో చెప్పాలంటే.. చెడు కొలెస్ట్రాల్ (ఎల్‌డీఎల్) లేదా ట్రైగ్లిజరైడ్స్ ఎక్కువగా ఉండటం, మంచి కొలెస్ట్రాల్ ( హెచ్‌డీఎల్) తక్కువగా ఉండటం. ఇది గుండె జబ్బులు, గుండెపోటు, పక్షవాతం వంటి తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు ప్రధాన కారణమవుతుంది.
ప్రఖ్యాత 'జర్నల్ ఆఫ్ క్లినికల్ లిపిడాలజీ'లో ప్రచురితమైన ఈ అధ్యయనం కోసం దేశవ్యాప్తంగా 23,665 మంది నుంచి శాంపిల్స్ సేకరించి విశ్లేషించారు. ఈ సర్వే ఫలితాలు కొలెస్ట్రాల్ సమస్య అనేది కొద్దిమందికి మాత్రమే పరిమితమైనది కాదని, ఇది దేశవ్యాప్తంగా సర్వ సాధారణ ఆరోగ్య సమస్యగా మారిపోయిందని స్పష్టం చేశాయి.

**పట్టణం, పల్లె తేడా లేదు.. మహిళల్లోనే ఎక్కువ**

ఈ అధ్యయనంలో మరికొన్ని కీలక విషయాలు వెల్లడయ్యాయి. కొలెస్ట్రాల్ సమస్య కేవలం పట్టణ ప్రాంతాలకే పరిమితం కాలేదు. పట్టణాల్లో 89 శాతం మంది ఈ సమస్యతో బాధపడుతుంటే, గ్రామీణ ప్రాంతాల్లోనూ 86.5 శాతం మంది దీని బారిన పడ్డారు. అంటే, జీవనశైలితో సంబంధం లేకుండా ఈ ముప్పు విస్తరిస్తోందని అర్థమవుతోంది. ఇక లింగాల వారీగా చూస్తే, పురుషుల (83.5 శాతం) కంటే మహిళల్లోనే (91.1 శాతం) ఈ సమస్య తీవ్రత ఎక్కువగా ఉన్నట్లు గుర్తించారు. భారతీయుల్లో అత్యంత సాధారణంగా కనిపించే సమస్య మంచి కొలెస్ట్రాల్ ( హెచ్‌డీఎల్-సీ) తక్కువగా ఉండటమేనని, జనాభాలో 66.8 శాతం మంది ఈ సమస్యతో బాధపడుతున్నారని నివేదిక పేర్కొంది.




**యువతకే పెను ముప్పు**

అధ్యయనంలో అత్యంత ఆందోళన కలిగించే అంశం యువతపై దీని ప్రభావం. పాశ్చాత్య దేశాల్లో 50-60 ఏళ్ల వయసులో కొలెస్ట్రాల్ సమస్యలు తీవ్రమవుతుండగా, భారతదేశంలో కేవలం 30-39 ఏళ్ల వయసులోనే ఇది గరిష్ఠ స్థాయికి చేరుకుంటోంది. అంటే, దేశానికి కీలకమైన యువత, పనిచేసే వయసులోనే గుండె జబ్బుల ముప్పును ఎదుర్కొంటున్నారని ఇది హెచ్చరిస్తోంది.

**ఆరోగ్యంగా ఉన్నామనే భ్రమ వద్దు**

ఈ సర్వేలో మరో షాకింగ్ విషయం బయటపడింది. ఎలాంటి డయాబెటిస్, అధిక రక్తపోటు, ఊబకాయం లేని, ఆరోగ్యంగా ఉన్నామని భావించే వారిలో కూడా 40 శాతం మందికి అసాధారణ లిపిడ్ ప్రొఫైల్ ఉన్నట్లు తేలింది. దీన్నిబట్టి, పైకి ఆరోగ్యంగా కనిపించినంత మాత్రాన గుండె జబ్బుల ముప్పు లేదని భావించడానికి వీల్లేదని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. మధుమేహం, ఊబకాయం ఉన్నవారిలో ఈ ముప్పు మరింత ఎక్కువగా ఉందని కూడా అధ్యయనం పేర్కొంది.
ఈ నేపథ్యంలో, కేవలం ప్రమాదంలో ఉన్నవారికి మాత్రమే కాకుండా, చిన్న వయసు నుంచే అందరికీ లిపిడ్ ప్రొఫైల్ పరీక్షలు తప్పనిసరిగా చేయాల్సిన అవసరం ఉందని ఈ అధ్యయనం గట్టిగా సిఫార్సు చేస్తోంది. రెగ్యులర్‌గా కొలెస్ట్రాల్ స్థాయిలను చెక్ చేసుకోవడం ద్వారా ముప్పును ముందుగానే గుర్తించి, జీవనశైలి మార్పులు, అవసరమైన చికిత్సతో తీవ్రమైన గుండె జబ్బుల నుంచి తమను తాము కాపాడుకోవచ్చని వైద్య నిపుణులు సూచిస్తున్నారు.

# అమెరికా వీసాలపై కొత్త నిబంధన..

- -భారత విద్యార్థులు చదువు మధ్యలోనే వెనక్కి రావాల్సిందేనా?
- -అమెరికాలో ఎఫ్-1, జే-1 వీసాలపై నాలుగేళ్ల కాలపరిమితి
- -చదువు మధ్యలోనే విద్యార్థులు వెనుదిరగాల్సి వస్తుందని ఆందోళన
- -కొత్త నిబంధనలను తీవ్రంగా వ్యతిరేకిస్తున్న భారత డయాస్పోరా సంస్థ ఎఫ్ఐఐడీఎస్
- -ఈ నిర్ణయం అమెరికా పోటీతత్వానికి నష్టమని నిపుణుల హెచ్చరిక
- -కొత్త రూల్‌ను వెంటనే నిలిపివేయాలని అధికారులకు విజ్ఞప్తి




అమెరికాలో ఉన్నత విద్యను అభ్యసిస్తున్న, పరిశోధనలు చేస్తున్న వేలాది మంది అంతర్జాతీయ విద్యార్థుల భవిష్యత్తును ప్రశ్నార్థకం చేసేలా అక్కడి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఎఫ్-1 (విద్యార్థి), జే-1 (పరిశోధన) వీసాలపై నాలుగేళ్ల గరిష్ఠ కాలపరిమితిని విధిస్తూ కొత్త నిబంధనను ఖరారు చేసింది. ఈ నిర్ణయం వల్ల విద్యార్థులు తమ డిగ్రీలు, పరిశోధనలు పూర్తికాకముందే దేశం విడిచి వెళ్లాల్సి వస్తుందని 'ఫౌండేషన్ ఫర్ ఇండియా అండ్ ఇండియన్ డయాస్పోరా స్టడీస్' (ఎఫ్ఐఐడీఎస్) అనే భారత సంతతి పాలసీ గ్రూప్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. అమెరికా హోంల్యాండ్ సెక్యూరిటీ విభాగం ఈ కొత్త నిబంధనను జులై 16-17 తేదీల్లో ఖరారు చేసిందని, సెప్టెంబర్ మధ్య నుంచి ఇది అమల్లోకి రానుందని ఎఫ్ఐఐడీఎస్ తెలిపింది. దశాబ్దాలుగా అమల్లో ఉన్న "డ్యూరేషన్ ఆఫ్ స్టేటస్" (చదువు పూర్తయ్యే వరకు దేశంలో ఉండేందుకు అనుమతించే విధానం) విధానానికి ఈ కొత్త రూల్ స్వస్తి పలుకుతోంది. దీని ప్రకారం, విద్యార్థులు గరిష్ఠంగా నాలుగేళ్లు మాత్రమే అమెరికాలో ఉండగలరు. ఆప్షనల్ ప్రాక్టికల్ ట్రైనింగ్ (ఓపీటీ), ఎస్‌టీఈఎం ఓపీటీ సమయాన్ని కూడా ఈ నాలుగేళ్ల పరిమితిలోనే లెక్కిస్తారు. అంతేకాకుండా చదువు పూర్తయిన తర్వాత దేశంలో ఉండేందుకు ఇచ్చే గ్రేస్ పీరియడ్‌ను 60 రోజుల నుంచి 30 రోజులకు తగ్గించారు. గడువు పొడిగింపు కోసం విద్యార్థులు తప్పనిసరిగా యూఎస్‌సీఐఎస్ వద్ద ఫారం ×-539 ద్వారా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఈ నిర్ణయంపై ఎఫ్ఐఐడీఎస్ చీఫ్ ఆఫ్ పాలసీ అండ్ స్ట్రాటజీ, ఖండేరావు కండ్ తీవ్రంగా స్పందించారు. "ఇది అమెరికా తన పోటీతత్వానికి తనే పెట్టుకున్న గాయం వంటిది. ఆధునిక డిగ్రీలు పూర్తవడానికి పట్టే సమయానికి, ఈ నాలుగేళ్ల నిబంధనకు పొంతన లేదు. బ్యాచిలర్ డిగ్రీ పూర్తి చేయడానికి సగటున 52 నెలలు, పీహెచ్‌డీకి 5.7 ఏళ్లు పడుతుంది. మరోవైపు, యూఎస్‌సీఐఎస్ వద్ద ఇప్పటికే 1.1 కోట్లకు పైగా కేసులు పేరుకుపోయి, ప్రాసెసింగ్ సమయం ఏడాది పడుతోంది. ఈ పరిస్థితుల్లో విద్యార్థులు చదువులు, పరిశోధనలు మధ్యలోనే వదిలేయాల్సి వస్తుంది. దీనివల్ల పరిశోధనశాలలు కీలక నిపుణులను కోల్పోతాయి. అమెరికా తన ఆవిష్కరణల సామర్థ్యాన్ని ఇతర పోటీ దేశాలకు అప్పగించినట్లే అవుతుంది" అని ఆయన హెచ్చరించారు. పీహెచ్‌డీ, వైద్య శిక్షణ వంటి అనేక పరిశోధనాత్మక ప్రోగ్రామ్‌లు సాధారణంగా నాలుగేళ్లకు మించి కొనసాగుతాయని ఎఫ్ఐఐడీఎస్ పేర్కొంది. జే-1 వీసాపై వచ్చే పరిశోధకులు, వైద్యులు తమ ప్రోగ్రామ్‌లను పూర్తి చేయడానికి 5 నుంచి 7 ఏళ్ల సమయం అవసరమని వివరించింది. వీసా పొడిగింపుపై అనిశ్చితి నెలకొనడం వల్ల పరిశోధనలకు ఆటంకం కలగడమే కాకుండా, గ్రాడ్యుయేషన్‌లు ఆలస్యమవుతాయని, అంతర్జాతీయ నిపుణులపై ఆధారపడిన ఫ్యాకల్టీ నియామకాలు కూడా దెబ్బతింటాయని ఆందోళన వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలో, ఈ నిబంధన అమలును తక్షణమే నిలిపివేయాలని ఎఫ్ఐఐడీఎస్ ప్రభుత్వాన్ని కోరింది. ఎఫ్-1, జే-1 వీసాదారులకు తిరిగి 'డ్యూరేషన్ ఆఫ్ స్టేటస్' విధానాన్ని పునరుద్ధరించాలని కాంగ్రెస్‌కు విజ్ఞప్తి చేసింది. 48 నెలల కంటే ఎక్కువ సమయం పట్టే గ్రాడ్యుయేట్, ఎస్‌టీఈఎం ప్రోగ్రామ్‌లకు చట్టపరమైన మినహాయింపులు ఇవ్వాలని సూచించింది. మంచి అకడమిక్ రికార్డు ఉన్న విద్యార్థులకు ఆటోమేటిక్ పొడిగింపులు ఇవ్వడం, ఓపీటీ సమయాన్ని నాలుగేళ్ల పరిమితి నుంచి మినహాయించడం, గ్రేస్ పీరియడ్‌ను తిరిగి 60 రోజులకు పునరుద్ధరించడం వంటి పరిపాలనాపరమైన చర్యలు తీసుకోవాలని కోరింది. 2025 శరదృతువులో కొత్త అంతర్జాతీయ విద్యార్థుల నమోదు 17% పడిపోయిందని, దీనివల్ల 1.1 బిలియన్ డాలర్ల ఆదాయ నష్టం, దాదాపు 23,000 ఉద్యోగాల కోత ఏర్పడిందని ఎఫ్ఐఐడీఎస్ గుర్తుచేసింది.

# పెరిగిన వేతనంలో సగం క్యాష్ రూపంలో.. యాక్సెంచర్ కొత్త విధానం!

**వేతన పెంపులో సగం బేసిక్ శాలరీలో కలుపుతారు - మిగిలిన సగాన్ని ఒకేసారి నగదు రూపంలో చెల్లిస్తారు**

**వేతన పెంపు అర్హులను పెంచిన యాక్సెంచర్**

**ప్రమోషన్‌తో వచ్చే వేతన పెంపుపై ప్రభావం ఉండదని స్పష్టీకరణ - పన్ను విషయంలో ఉద్యోగుల్లో ఆందోళన**

ప్రముఖ ఐటీ సంస్థ యాక్సెంచర్ ఉద్యోగుల వేతన పెంపు విధానంలో కీలక మార్పులు చేసింది. ఇకపై ఉద్యోగులకు మంజూరయ్యే వేతన పెంపులో సగం మొత్తాన్ని బేసిక్ శాలరీలో కలపగా, మిగిలిన సగాన్ని ఒకేసారి నగదు రూపంలో చెల్లించనుంది. ఈ కొత్త విధానం జూన్ శాలరీ రివ్యూ నుంచి అమల్లోకి రానుంది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఉద్యోగులతో పాటు భారత్‌లోని సుమారు 3.5 లక్షల మంది ఉద్యోగులకు ఇది వర్తించనుంది. కొత్త విధానం ప్రకారం ఉద్యోగికి 3 శాతం వేతన పెంపు మంజూరైతే, అందులో 1.5 శాతం మాత్రమే బేసిక్ శాలరీలో కలుస్తుంది. మిగిలిన 1.5 శాతానికి సమానమైన మొత్తాన్ని జూన్‌లో ఒకేసారి నగదు రూపంలో చెల్లిస్తారు. దీంతో ఉద్యోగుల చేతికి వెంటనే కొంత అదనపు నగదు అందుతుందని, అదే సమయంలో ఎక్కువ మంది ఉద్యోగులకు బేసిక్ పే పెంపు అవకాశం కల్పించవచ్చని సంస్థ అంతర్గత మెమోలో పేర్కొంది.
గతేడాది ఒకే హోదాలో కొనసాగిన ఉద్యోగుల్లో కొంత మందికే వేతన పెంపు ఇచ్చిన యాక్సెంచర్, ఈసారి పెంపును రెండు భాగాలుగా విభజించడం ద్వారా అర్హుల సంఖ్యను పెంచినట్లు తెలిపింది. అయితే ప్రమోషన్‌తో వచ్చే వేతన పెంపు విషయంలో మాత్రం ఎలాంటి మార్పు ఉండదని స్పష్టం చేసింది. ప్రమోషన్ ద్వారా లభించే మొత్తం పెంపు యథావిధిగా బేసిక్ శాలరీలోనే కలుస్తుందని వెల్లడించింది.




అలాగే ప్రతి ఏడాది డిసెంబరులో ఇచ్చే వార్షిక బోనస్‌కు ఈ నగదు చెల్లింపుకు ఎలాంటి సంబంధం ఉండదని తెలిపింది. ఉద్యోగుల నైపుణ్యం, పనితీరు, సంస్థపై చూపిన ప్రభావం, ప్రవర్తన వంటి అంశాల ఆధారంగానే వేతన పెంపు నిర్ణయాలు కొనసాగుతాయని యాక్సెంచర్ పేర్కొంది. అయితే ఈ కొత్త విధానంపై ఉద్యోగుల నుంచి మిశ్రమ స్పందన వ్యక్తమవుతోంది. ఈ విధానం ఈ ఏడాదికే పరిమితమా? ఒకేసారి చెల్లించే నగదుపై పన్ను ఎలా ఉంటుందనే అంశాలపై ఉద్యోగులు సందేహాలు వ్యక్తం చేస్తున్నారు.

# త్రిపుర డీజీపీ ఆత్మహత్య.. పోలీసు హెడ్‌క్వార్టర్స్‌లో తీవ్ర కలకలం

ఘటనా స్థలాన్ని సందర్శించిన ముఖ్యమంత్రి మాణిక్ సాహా



త్రిపుర రాష్ట్ర పోలీసు శాఖలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ), 1994 బ్యాచ్‌కు చెందిన ఐపీఎస్ అధికారి అనురాగ్ సోమవారం ఆత్మహత్య చేసుకున్నారు. అగర్తలలోని రాష్ట్ర పోలీసు ప్రధాన కార్యాలయంలోని తన ఛాంబర్‌లోనే ఆయన తుపాకితో కాల్చుకుని బలవన్మరణానికి పాల్పడినట్లు ప్రాథమికంగా తెలుస్తోంది.డీజీపీ అనురాగ్ తన కార్యాలయంలోని బాత్రూంలో తీవ్ర గాయాలతో అపస్మారక స్థితిలో పడి ఉండటాన్ని సిబ్బంది గుర్తించారు. హుటాహుటీన ఆయన్ను సమీపంలోని ఆసుపత్రికి తరలించగా, అప్పటికే ఆయన మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. ఆయన తుపాకీతో కాల్చుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు ప్రాథమికంగా భావిస్తున్నారు. అయితే, ఈ అఘాయిత్యానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదు. ఈ ఘటనపై త్రిపుర ప్రభుత్వం కానీ, పోలీసు ఉన్నతాధికారులు కానీ ఇప్పటివరకు ఎటువంటి అధికారిక ప్రకటన విడుదల చేయలేదు. విషయం తెలుసుకున్న ముఖ్యమంత్రి మాణిక్ సాహా వెంటనే పోలీసు హెడ్‌క్వార్టర్స్‌కు చేరుకుని పరిస్థితిని సమీక్షించారు.

# ఈవీ యూజర్లకు హ్యుందాయ్ గుడ్‌న్యూస్.. ఇక చార్జింగ్ టెన్షన్ లేదు

- 'మైహ్యుందాయ్' యాప్‌లో 30వేలకు పైగా ఈవీ చార్జింగ్ పాయింట్లను చేర్చిన సంస్థ
- అన్ని బ్రాండ్ల ఎలక్ట్రిక్ వాహనాలకు ఈ నెట్‌వర్క్ అందుబాటులో ఉంటుందని వెల్లడి
- యాప్ ద్వారానే చార్జింగ్ స్లాట్ బుకింగ్, డిజిటల్ పేమెంట్ సౌకర్యం
- 2030 నాటికి సొంత డీసీ ఫాస్ట్ చార్జర్లను 600కు పెంచాలని కంపెనీ లక్ష్యం
- ఈ ఆర్థిక సంవత్సరంలో కొత్త మాస్ మార్కెట్ ఎలక్ట్రిక్ ఎస్‌యూవీ విడుదల



ప్రముఖ ఆటోమొబైల్ సంస్థ హ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ (హెచ్‌ఎంఐఎల్) నేడు కీలక ప్రకటన చేసింది. దేశవ్యాప్తంగా ఎలక్ట్రిక్ వాహన (ఈవీ) వినియోగదారుల కోసం తమ 'మైహ్యుందాయ్' యాప్ ద్వారా 30,000కు పైగా చార్జింగ్ పాయింట్లను అందుబాటులోకి తెచ్చినట్లు వెల్లడించింది. దీంతో ఒకే ప్లాట్‌ఫామ్‌పై లభించే భారతదేశంలోని అతిపెద్ద ఇంటిగ్రేటెడ్ ఈవీ చార్జింగ్ నెట్‌వర్క్‌లలో ఒకటిగా ఇది నిలిచింది. ప్రముఖ ఛార్జ్ పాయింట్ ఆపరేటర్లు (జూాం), సర్వీస్ ప్రొవైడర్లతో భాగస్వామ్యం కుదుర్చుకుని ఈ ప్లాట్‌ఫామ్‌ను అభివృద్ధి చేసినట్లు కంపెనీ తెలిపింది. విశేషమేమిటంటే, ఈ నెట్‌వర్క్ కేవలం హ్యుందాయ్ కార్లకే పరిమితం కాకుండా అన్ని బ్రాండ్ల ఎలక్ట్రిక్ వాహనాలకు అందుబాటులో ఉంటుంది. ఈ యాప్ ద్వారా సమీపంలోని చార్జింగ్ స్టేషన్లను గుర్తించడం, వాటికి నావిగేట్ చేయడం, ముందుగానే స్లాట్ బుక్ చేసుకోవడం, డిజిటల్ పద్ధతిలో చెల్లింపులు జరపడం వంటివి సులభంగా చేసుకోవచ్చు. ఈ ఇంటిగ్రేటెడ్ నెట్‌వర్క్ ద్వారా దేశవ్యాప్తంగా సగటున 25 కిలోమీటర్ల పరిధిలో ఒక చార్జింగ్ స్టేషన్ అందుబాటులో ఉంటుందని హ్యుందాయ్ పేర్కొంది. ఢిల్లీ-జైపూర్, ముంబై-పూణే-బెంగళూరు, హైదరాబాద్-కర్నూలు-బెంగళూరు వంటి ప్రధాన హైవే కారిడార్లలో కూడా ఈ సౌకర్యం విస్తరించింది.

ఈ సందర్భంగా హెచ్‌ఎంఐఎల్ మేనేజింగ్ డైరెక్టర్, సీఈఓ తరుణ్ గర్గ్ మాట్లాడుతూ.. భారత్‌లో ఎలక్ట్రిక్ వాహనాల వినియోగాన్ని పెంచడంలో చార్జింగ్ మౌలిక సదుపాయాలు చాలా కీలకమని అన్నారు. "మైహ్యుందాయ్ యాప్‌లో 30,000కు పైగా చార్జింగ్ పాయింట్లను ఏకీకృతం చేయడం ద్వారా, ఈవీ యూజర్లకు దేశంలోని అతిపెద్ద నెట్‌వర్క్‌లలో ఒకదానిని అందిస్తున్నాము. ఈ ప్లాట్‌ఫామ్‌ను అన్ని బ్రాండ్ల ఈవీ యజమానులకు అందుబాటులో ఉంచడం ద్వారా, భారతదేశ ఈవీ పర్యావరణ వ్యవస్థ అభివృద్ధికి మా నిబద్ధతను చాటుతున్నాం" అని ఆయన వివరించారు.

ఇది మాత్రమే కాకుండా కంపెనీ తన సొంత డీసీ ఫాస్ట్ పబ్లిక్ చార్జింగ్ నెట్‌వర్క్‌ను కూడా భారీగా విస్తరించాలని యోచిస్తోంది. ప్రస్తుతం ఉన్న 183 స్టేషన్లను 2030 నాటికి 600 స్టేషన్లకు పెంచాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇప్పటివరకు తమ చార్జింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ద్వారా 3 లక్షలకు పైగా చార్జింగ్ సెషన్‌లు జరిగాయని, దీనివల్ల సుమారు 3.5 మిలియన్ కిలోల కార్బన్ డయాక్సైడ్ ఉద్గారాలను నివారించగలిగామని కంపెనీ తెలిపింది. మరోవైపు ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలోనే మాస్ మార్కెట్ కోసం ఒక కొత్త ఎలక్ట్రిక్ ఎస్‌యూవీని విడుదల చేయడానికి కూడా హ్యుందాయ్ సన్నాహాలు చేస్తోంది.

# క్రికెటర్ అయ్యుండి ఫుట్‌బాల్ పాఠాలా?

## షోయబ్ అక్తర్‌పై నెటిజన్ల సెటైర్లు!

- ఫిఫా వరల్డ్ కప్ ఫైనల్ షోలో పాల్గొన్న పాక్ మాజీ క్రికెటర్ షోయబ్ అక్తర్
- రొనాల్డో ఫుట్‌బాల్ చరిత్రలోనే అతిపెద్ద బ్రాండ్ అని వ్యాఖ్య - ఆటలో మాత్రం మెస్సీతో రొనాల్డోకు పోలికే లేదన్న మాజీ పేసర్
- అక్తర్ విశ్లేషణపై సోషల్ మీడియాలో ఫుట్‌బాల్ ఫ్యాన్స్ ట్రోలింగ్ - క్రికెటర్ అయ్యుండి ఫుట్‌బాల్ గురించి చెప్పడమేంటని విమర్శలు



పాకిస్థాన్ మాజీ ఫాస్ట్ బౌలర్ షోయబ్ అక్తర్ సోషల్ మీడియాలో తీవ్రమైన ట్రోలింగ్ ఎదుర్కొంటున్నాడు. క్రికెట్ పిచ్‌పై తన వేగంతో బ్యాటర్లను భయపెట్టిన అక్తర్, ఫుట్‌బాల్ ఆటకు సంబంధించి చేసిన విశ్లేషణ అతడిని విమర్శలపాలు చేసింది. ఫిఫా వరల్డ్ కప్ 2026 ఫైనల్ సందర్భంగా ఓ టీవీ షోలో ప్యానలిస్ట్‌గా పాల్గొన్న అక్తర్.. స్టార్ ప్లేయర్లు క్రిస్టియానో రొనాల్డో, లియోనెల్ మెస్సీలపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. అయితే, అతడి విశ్లేషణ ఫుట్‌బాల్ అభిమానులకు ఏమాత్రం రుచించలేదు.

వివరాల్లోకి వెళితే.. నిన్న అర్జెంటీనా, స్పెయిన్ మధ్య జరిగిన ఫిఫా వరల్డ్ కప్ 2026 ఫైనల్ మ్యాచ్ సందర్భంగా పాకిస్థాన్‌కు చెందిన 'ట్యాప్‌మ్యాడ్', పీటీవీ నిర్వహించిన ఓ చర్చా కార్యక్రమంలో అక్తర్ పాల్గొన్నాడు. ఈ సందర్భంగా అతడు మాట్లాడుతూ.. ఫుట్‌బాల్ ప్రపంచంలో రొనాల్డో మార్కెటింగ్ పరంగా అతిపెద్ద బ్రాండ్ అని అభిప్రాయపడ్డాడు. "ఫుట్‌బాల్‌లో క్రిస్టియానో రొనాల్డో కంటే పెద్ద బ్రాండ్ మరొకటి లేదు. గత 10 ఏళ్లుగా ఫిఫా అతడి పేరును అమ్ముకుంది. ఎన్నో లీగ్‌లు అతడి ద్వారానే మార్కెటింగ్ చేసుకున్నాయి" అని అక్తర్ పేర్కొన్నాడు. అదే సమయంలో ఆట విషయానికి వస్తే మెస్సీ ఉన్నత స్థాయిలో ఉన్నాడని, రొనాల్డో అతడి దరిదాపుల్లో కూడా లేడని స్పష్టం చేశాడు. "మెస్సీ ఆట మరో స్థాయిలో ఉంటుంది. మైదానంలో అతడి గురుత్వాకర్షణ శక్తిని చూడండి. కిందపడినా వెంటనే లేచి ముందుకు దూసుకెళతాడు. ఆట పరంగా మెస్సీతో రొనాల్డోకు అస్సలు పోలికే లేదు. రొనాల్డో కూడా అద్భుతమైన ఆటగాడే, కానీ మెస్సీ వేరు" అని వివరించాడు. అయితే, ఓ క్రికెటర్ అయ్యుండి ఫుట్‌బాల్ గురించి విశ్లేషణ చేయడం, అందులోనూ మెస్సీ, రొనాల్డో లాంటి దిగ్గజాలపై భిన్నమైన అభిప్రాయాలు చెప్పడంపై నెటిజన్లు తీవ్రంగా స్పందించారు.

"క్రికెట్ గురించి మాట్లాడాల్సిన వ్యక్తి ఫుట్‌బాల్ గురించి పాఠాలు చెప్పడమేంటి?" అంటూ సోషల్ మీడియాలో సెటైర్లు వేశారు. అక్తర్ అభిప్రాయాలను ఎగతాళి చేస్తూ మీమ్స్, కామెంట్లతో నిరసన వ్యక్తం చేశారు. దీంతో ప్రస్తుతం ఈ విషయం సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది.

# బిగ్‌బాస్ అభిమానులకు శుభవార్త.. సెప్టెంబరులో కొత్త సీజన్

-ఒకేసారి ఆరు భాషల్లో కొత్త సీజన్లు
-షో చరిత్రలోనే అతిపెద్ద వేడుక
-తెలుగులో వ్యాఖ్యాతగా నాగార్జున
-'ఇండియాస్ బిగ్ రియాలిటీ' పేరుతో ప్రత్యేక కాఫీ టేబుల్ బుక్




బిగ్‌బాస్ అభిమానులకు జియోస్టార్ శుభవార్త చెప్పింది. హిందీ, తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, బెంగాలీ భాషల్లో బిగ్‌బాస్ కొత్త సీజన్లు సెప్టెంబరులో ప్రారంభం కానున్నాయి. ఈ విషయాన్ని జియోస్టార్ అధికారికంగా ప్రకటించింది. హిందీ బిగ్‌బాస్‌కు సల్మాన్ ఖాన్, తెలుగులో నాగార్జున, తమిళంలో విజయ్ సేతుపతి, కన్నడలో కిచ్చా సుదీప్, మలయాళంలో మోహన్‌లాల్, బెంగాలీకి సౌరవ్ గంగూలీ వ్యాఖ్యాతలుగా వ్యవహరించనున్నారు. ఈ సందర్భంగా బిగ్‌బాస్ ప్రయాణం, ప్రేక్షకాదరణ, సాంస్కృతిక ప్రభావం, బ్రాండ్‌లకు ఈ షో అందించిన అవకాశాలపై 'ఇండియాస్ బిగ్ రియాలిటీ' పేరుతో జియోస్టార్ ప్రత్యేక కాఫీ టేబుల్ బుక్‌ను కూడా విడుదల చేసింది. గత రెండు దశాబ్దాలుగా బిగ్‌బాస్ ప్రతి సీజన్‌తో మరింత ప్రజాదరణ పొందుతోందని జియోస్టార్ ప్రతినిధులు తెలిపారు.

ఈసారి ఒకేసారి ఆరు భాషల్లో కొత్త సీజన్లు ప్రారంభం కావడం షో చరిత్రలోనే అతిపెద్ద వేడుకగా నిలవనుందని పేర్కొన్నారు.




# తప్పు అడ్రస్‌కు ఫుడ్ ఆర్డర్..

బ్లింకిట్ డెలివరీ బాయ్ నేర్పిన గొప్ప పాఠం!

బెంగళూరులో ఘటన

- తప్పు అడ్రస్ ఇచ్చినా, సహనంతో అసలు చిరునామాకు డెలివరీ తెచ్చిన డెలివరీ బాయ్
- అదనంగా డబ్బు ఇచ్చినా తీసుకోని వైనం
- మంచి రేటింగ్ ఇవ్వాలని విజ్ఞప్తి
- కస్టమర్లపై ఎక్కువ శ్రద్ధతోనే తన రేటింగ్ పెరిగిందని వివరణ
- పనితీరు అంటే ఏంటో నేర్పాడన్న ఎంబీఏ గ్రాడ్యుయేట్

బెంగళూరుకు చెందిన మాన్సీ శర్మ అనే మహిళ పొరపాటున తప్పు అడ్రస్‌కు బ్లింకిట్‌లో ఫుడ్‌ను ఆర్డర్ చేసింది. డెలివరీ బాయ్ ఫోన్ చేయడంతో యాప్ చూసి ఆమె తన పొరపాటును గుర్తించింది. తన అసలు చిరునామాకు తీసుకురాగలరా అని అడిగింది. దానికి అతడు అంగీకరించి దాదాపు మూడు కిలోమీటర్లు అదనంగా వెళ్లి ఆర్డర్‌ను అందించాడు. అతడికి ఇబ్బంది కలిగిందని భావించిన మాన్సీ అదనంగా రూ.100 ఇవ్వాలని ప్రయత్నించింది. కానీ డెలివరీ బాయ్ ఆ డబ్బు తీసుకోలేదు. గత నెల తన రేటింగ్ 4.2గా ఉండేదని, కస్టమర్ల కోసం కొంచెం ఎక్కువ శ్రద్ధ తీసుకోవడంతో ఇప్పుడు అది 4.8కు చేరిందని చెప్పాడు."కస్టమర్ కోసం ఇంకొంచెం ఎక్కువ చేస్తే నా రేటింగ్ పెరుగుతుంది. అదే నాకు ప్రశంసలతో సమానం" అని అతడు చెప్పిన మాటలు మాన్సీని ఆకట్టుకున్నాయి. ఈ విషయాన్ని ఆమె లింక్డ్‌ఇన్‌లో పంచుకుంది. తనకు ఎంబీఏ ఉన్నా.. పనితీరు అంటే ఏంటో ఆ డెలివరీ బాయ్ నేర్పాడని పేర్కొంది. ఈ పోస్టుపై స్పందించిన పలువురు నెటిజన్లు కూడా డిగ్రీల కంటే పనిపై అంకితభావమే గొప్పదని కామెంట్లు చేశారు.

# హిందూ వివాహం కాంట్రాక్ట్ కాదు, భార్యపై ఆసక్తి పోయిందంటే కుదరదు: కర్ణాటక హైకోర్టు

- హిందూ వివాహం జీవితకాల పవిత్ర బంధమని కర్ణాటక హైకోర్టు
- భార్యపై ఆసక్తి పోయిందనే కారణంతో విడాకులు కోరడాన్ని తప్పుబట్టిన న్యాయస్థానం
- 20 ఏళ్ల వివాహ బంధం తర్వాత తప్పు చేసి ప్రయోజనం పొందలేరని స్పష్టీకరణ




హిందూ వివాహం అనేది ఒక ఒప్పందం (కాంట్రాక్ట్) కాదని, అది జీవితకాలం నిలిచే ఒక పవిత్రమైన బంధం అని కర్ణాటక హైకోర్టు స్పష్టం చేసింది. భార్యపై ఆసక్తి తగ్గిందనే కారణంతో భర్త విడాకులు కోరడాన్ని న్యాయస్థానం తీవ్రంగా తప్పుబట్టింది. ఈ మేరకు భర్త దాఖలు చేసిన విడాకుల పిటిషన్‌ను కొట్టివేస్తూ ధర్మాసనం కీలక తీర్పు వెలువరించింది.

ఒక జంట 2003లో ప్రేమించి, కులాంతర వివాహం చేసుకున్నారు. వారికి ప్రస్తుతం యుక్తవయస్సులో ఉన్న కుమార్తె కూడా ఉంది. అయితే, కొంతకాలంగా వీరి మధ్య విభేదాలు తలెత్తడంతో, భార్యతో కలిసి జీవించేందుకు తనకు ఆసక్తి లేదని పేర్కొంటూ భర్త విడాకుల కోసం మైసూర్ ఫ్యామిలీ కోర్టును ఆశ్రయించాడు. మరోవైపు, తన వైవాహిక హక్కుల పునరుద్ధరణను కోరుతూ భార్య పిటిషన్ దాఖలు చేసింది. 2019లో ఫ్యామిలీ కోర్టు భార్యకు అనుకూలంగా తీర్పునిస్తూ, భర్త పిటిషన్‌ను కొట్టివేసింది.

అయినప్పటికీ, భర్త కలిసి జీవించేందుకు నిరాకరించాడు. ఫ్యామిలీ కోర్టు ఆదేశాలను పాటించకుండా, దాదాపు 20 ఏళ్ల వివాహ బంధం తర్వాత విడాకులు మంజూరు చేయాలని కోరుతూ హైకోర్టులో అప్పీల్ చేశాడు. ఈ పిటిషన్‌ను జస్టిస్ డి.కె. సింగ్, జస్టిస్ టి.ఎం. నదాఫ్‌లతో కూడిన ధర్మాసనం విచారించింది. "హిందూ వివాహం ఒక పవిత్రమైన బంధం, అది జీవితాంతం కొనసాగుతుంది. కేవలం ఒక వ్యక్తికి ఆసక్తి లేదనే కారణంతో ఆ బంధం నుంచి వైదొలగలేరు. ఇది తాను చేసిన తప్పు నుంచి ప్రయోజనం పొందాలని చూడటమే అవుతుంది" అని ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఫ్యామిలీ కోర్టు తీర్పులో జోక్యం చేసుకోవడానికి తగిన కారణాలు లేవని పేర్కొంటూ, భర్త దాఖలు చేసిన అప్పీల్‌ను న్యాయస్థానం కొట్టివేసింది.

# సినిమా న్యూస్

## ‘గేదెలరాజు’ మూవీ రివ్యూ!



నటుడిగా .. గాయకుడిగా .. సంగీత దర్శకుడిగా రఘు కుంచెకి మంచి పేరు ఉంది. ఈ మధ్య కాలంలో ఆయన నెగెటివ్ షేడ్స్ తో కూడిన పాత్రలను ఎక్కువగా చేస్తూ వెళుతున్నాడు. ముఖ్యంగా విలేజ్ నేపథ్యంలోని సినిమాలలో ఆయన ఎక్కువగా కనిపిస్తున్నాడు. అలా ఆయన చేసిన సినిమానే ‘గేదెల రాజు’ - కాకినాడ తాలూకా అనేది ట్యాగ్. ఏప్రిల్ 24వ తేదీన థియేటర్లకు వచ్చిన ఈ సినిమా, ఈ నెల 17వ తేదీ నుంచి ‘ఆహా’లో స్ట్రీమింగ్ అవుతోంది. క్రైమ్ డ్రామా జోనర్లో తెరకెక్కిన ఈ సినిమా ఎలా ఉందనేది ఇప్పుడు చూద్దాం.

‘కాకినాడ’ పరిసర ప్రాంతాలలో ‘భగవాన్ రాజు’ అలియాస్ ‘గేదెల రాజు’ (రఘు కుంచె) తెలియని వారంటూ ఉండరు. ఊళ్లో పనీపాటా లేని కుర్రాళ్లంతా అతని అనుచరులే. డబ్బు .. అమ్మాయిలపై అతనికి వ్యామోహం ఎక్కువ. అందువలన ఆడపిల్లల తల్లిదండ్రులు భయంతో బ్రతుకుతుంటారు. తన రౌడీయిజానికి రాజకీయం కూడా తోడైతే బాగుంటుందని భావించిన గేదెలరాజు’, ముందుగా కార్పొరేటర్ కావాలని కంకణం కట్టుకుంటాడు. ఈ విషయంలో అతనికి ‘దుర్గ’(శ్రీకాంత్ అయ్యంగార్) అడ్డుపడుతుంటాడు.

గేదెల రాజు - దుర్గ ఇద్దరూ ఒకప్పుడు మంచి స్నేహితులు. కొన్ని కారణాలు వాళ్లను శత్రువులుగా మారుస్తాయి. ‘దుర్గ’ సంపాదన అంతా కిరాయికి తిరుగుతున్న అతని బోట్లపైనే ఆధారపడి ఉంటుంది. తన వ్యాపారానికి ఎదురులేకుండా ఉండటం కోసం అతను అధికారం కోసం పాకులాడుతుంటాడు. గేదెల రాజుకి వ్యతిరేకంగా తన అనుచరుల సంఖ్యను పెంచుతూ ఉంటాడు. తానే కార్పొరేటర్ కావాలనే పట్టుదలతో ఉంటాడు. అందుకు సంబంధించిన ప్రయత్నాలు గట్టిగానే చేస్తుంటాడు.

ఇక ఆ ఊళ్లో ఎక్కువగా వినిపించే పేరు ‘రిచ్’. చెల్లెలు ‘దివ్య’ అంటే అతనికి చాలా ఇష్టం. దివ్య స్నేహితురాలైన ‘మీరా’ (మౌనిక)ను అతను ప్రేమిస్తూ ఉంటాడు. అలాగే ‘మల్లవరం’ గ్రామానికి చెందిన మరో ప్రేమజంటగా విజయ్ - సత్య (టీనా శ్రావ్య) కనిపిస్తారు. ఈ ఇద్దరూ ఒక హాస్పిటల్లో పనిచేస్తుంటారు. భర్తను కోల్పోయిన మీరా తల్లి, గేదెలరాజుతో అక్రమ సంబంధం కొనసాగిస్తూ ఉంటుంది. మరో వైపున సత్యతో పాటు ఆమె ఆస్తిపై కూడా గేదెల రాజు కన్నేస్తాడు.

గేదెలరాజు తమ్ముడు ‘శ్యాంబాబు’ అన్నచేసే అరాచకాలకు నాయకత్వం వహిస్తుంటాడు. అయితే అన్నయ్య చేస్తున్న పెత్తనానికి తాను వారసుడిని కావాలనే ఒక బలమైన కోరిక అతనిలో ఉంటుంది. ఇక గతంలో గేదెలరాజుతో కలిసి పనిచేసిన శివయ్య, అతని కారణంగా జైలు జీవితం గడిపొస్తాడు. అప్పటి నుంచి గేదెలరాజుపై ప్రతీకారం తీర్చుకునే సమయం కోసం వెయిట్ చేస్తుంటాడు. ఈ నేపథ్యలోనే గేదెలరాజు హత్య జరుగుతుంది. అతణ్ణి చంపింది ఎవరు? ఈ కేసు ఇన్వెస్టిగేషన్ లో తేలే నిజాలేమిటి? అనేది కథ.

కాకినాడ పరిసర గ్రామాలు .. అక్కడి రాజకీయాలు .. పదవుల కోసం పడే పోటీలు .. అక్రమ వ్యాపారాలు .. ముఠాకక్షలు .. సాధారణ ప్రజలతో పాటు, వాటి బారినపడే ప్రేమికుల చుట్టూ తిరిగే కథ ఇది. మొదటి నుంచి చివరి వరకూ గ్రామాలు .. అక్కడి పరిస్థితులను కలుపుకుంటూ ముందుకు సాగుతుంది. ఒక వైపున గేదెల రాజు హవా కొనసాగడాన్ని చూపిస్తూ, రెండు జంటలకు సంబంధించిన ప్రేమకథలలో కదలిక తీసుకొచ్చారు.

సాధారణంగా ఏ కథలోనైనా హీరో - విలన్ ఇద్దరూ ఉంటారు. కానీ ఈ కథలో హీరో - విలన్ ఇద్దరూ ఒక్కరే .. అతనే గేదెలరాజు. కథలో పవర్ఫుల్ గా కనిపించే పాత్ర .. ప్రధానమైన పాత్ర ఏదైతే ఉంటుందో, ఆ పాత్రకి చివరి వరకూ ఏమీ కాదు. ఒకవేళ ఏదైనా జరిగితే అక్కడి నుంచి ఆ కథను ముందుకు నడిపించడం చాలా కష్టమైన విషయం. కానీ ఈ కథలో అందుకు భిన్నంగా జరుగుతుంది. ప్రధానమైన పాత్రగా కనిపించే ‘గేదెలరాజు’ హత్యతోనే ఈ కథ మొదలవుతుంది.

గేదెలరాజు చాలా బలవంతుడు, డబ్బు - పలుకుబడి - మందీ మార్బలం ఉన్నవాడు. అలాంటి అతణ్ణి ఎవరు చంపేసి ఉంటారు? అనే దిశగానే ఈ కథ తన ప్రయాణాన్ని మొదలుపెడుతుంది. ఓ ఇరవైఏళ్ల వెనక్కి తీసుకుని వెళ్లి, అక్కడి నుంచి గేదెలరాజు లీలా విశేషాలను మనకి చూపిస్తూ రావడం చేస్తుంది. ఈ నేపథ్యంలోనే అతని శత్రువులు .. అతనితో ముడిపడిన ప్రేమకథలు తెరపైకి వస్తాయి.

గేదెలరాజును ఎవరు చంపేసి ఉంటారు? అనే అంశమే ఆడియన్స్ లో ఉత్కంఠను రేపుతుందని దర్శకుడు భావించి ఉండొచ్చు. అయితే అసలైన గేదెలరాజే చనిపోయిన తరువాత మిగతా కథను తెలుసుకోవడానికి ప్రేక్షకులలో ఎక్కువమంది అంత సిద్ధంగా ఉండకపోవచ్చు. సినిమాల వరకూ చూసుకుంటే, చనిపోయిన ఒక వ్యక్తి తాలూకు హీరోయిజాన్ని .. విలనిజాన్ని ఎంత గొప్పగా చూపించినా ఆశించినస్థాయి ప్రయోజనం ఉండకపోవచ్చునేమో.

విలేజ్ నేపథ్యంలో ‘గేదెల రాజు’ పాత్రను డిజైన్ చేసుకున్న తీరు చాలా బాగుంది. అయితే ఆయన ప్రధాన శత్రువులైన దుర్గ .. శివయ్య పాత్రలను అంత సమర్థవంతంగా మలచలేకపోయారు. ఇక రెండు ప్రేమ జంటలకు సంబంధించిన ట్రాక్ కూడా అంత బలంగా అనిపించదు. ఇందుకు సంబంధించిన సన్నివేశాల ఆవిష్కరణపై ఇంకాస్త కసరత్తు చేయవలసిందేమో అనిపిస్తుంది.

నేరం ఎవరు చేశారు? అనే కోణంపై ఆడియన్స్ లో ఆసక్తి పెరగాలంటే, ఇన్వెస్టిగేషన్ కి సంబంధించిన సన్నివేశాలు ఒక రేంజ్ లో ఉండాలి. కానీ ఈ ట్రాక్ కూడా బలహీనంగానే కనిపిస్తుంది. ముఖ్యంగా పోలీస్ ఆఫీసర్ పాత్ర చాలా వీక్ గా అనిపిస్తుంది. చాలా ముఖ్యమైన ఈ పాత్ర విషయంలో కేర్ తీసుకోవాల్సింది. కొన్ని పాత్రలకి జరిగిన ఆర్టిస్టుల ఎంపిక చూస్తే రాంగ్ ఛాయిస్ అని కూడా అనిపిస్తుంది. ‘రిచ్’ వంటి పేర్లు పిలవడం .. పలకడం కూడా కష్టమేనని గ్రహించాలి.

కుంచె రఘు యాక్టింగ్ బాగుంది. ‘గేదెలరాజు’ పాత్రలో ఆయన మెప్పించాడు. ఆయన స్వరపరిచిన ఒక మెలోడీ బాగుంది. నేపథ్య సంగీతం అక్కడక్కడా కాస్త ఇబ్బంది పెడుతుంది. ఇక మిగతా పాత్రలేవీ అంతగా ప్రభావితం చేయలేదు. ఆ స్థాయిలో డిజైన్ చేసే ప్రయత్నాలు జరగలేదు. ఫొటోగ్రఫీ .. ఎడిటింగ్ ఫరవాలేదు. కథలో అనవసరమైన సన్నివేశాలు .. అవసరానికి మించిన పాత్రలు కూడా కనిపిస్తాయి.

### సినిమా వివరాలు

సినిమా పేరు: గేదెల రాజు
విడుదల తేదీ: 2026-07-17
తారాగణం: రఘు కుంచె, వికాస్ ముప్పాల, టీనా శ్రావ్య, రామచంద్రం, రవి ఆనంద్ చిన్నిబిల్లి, మౌనిక కలపాలా, శ్రీకాంత్ అయ్యంగార్
దర్శకుడు: చైతన్య మోటూరి
సంగీతం: రఘు కుంచె
బ్యానర్: మోటూరి టాకీస్
సమీక్ష: పెద్దింటి
గేదెల రాజు రేటింగ్: 5కి 1.75

## విజయ్ చివరి సినిమాకు రికార్డు స్థాయి క్రేజ్.. అడ్వాన్స్ బుకింగ్స్‌లో ప్రభంజనం



దళపతి విజయ్ కథానాయకుడిగా నటించిన పొలిటికల్ యాక్షన్ డ్రామా ‘జన నాయగన్’ చిత్రం విడుదలకు ముందే బాక్సాఫీస్ వద్ద సంచలనం సృష్టిస్తోంది. జులై 23న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్న ఈ చిత్రం, అడ్వాన్స్ బుకింగ్స్ ప్రారంభమైన కొద్ది గంటల్లోనే దేశవ్యాప్తంగా తొలి రోజుకు గాను రూ. 10.60 కోట్లకు పైగా వసూళ్లను సాధించింది. రాజకీయాల్లోకి పూర్తిస్థాయిలో ప్రవేశించడానికి ముందు విజయ్ నటించిన చివరి చిత్రం ఇదే కావడం విశేషం. వివిధ కారణాల వల్ల ఈ సినిమా విడుదల ఆలస్యమైనప్పటికీ, ప్రస్తుతం ఆయన ముఖ్యమంత్రిగా ఉన్న తరుణంలో విడుదలవుతుండటంతో భారీ అంచనాలు నెలకొన్నాయి. హెచ్. వినోద్ దర్శకత్వం వహించిన ఈ సినిమా వాస్తవానికి సంక్రాంతి కానుకగా విడుదల కావాల్సి ఉండగా, సెన్సార్ సమస్యల కారణంగా సుమారు ఏడు నెలల పాటు వాయిదా పడింది. అయినప్పటికీ, విజయ్ స్టార్ పవర్‌తో టికెట్లు హాట్ కేకుల్లా అమ్ముడవుతున్నాయి. ఆదివారం ఉదయం నాటికి దేశవ్యాప్తంగా 4,314 షోలకు గాను 4.35 లక్షలకు పైగా టికెట్లు అమ్ముడయ్యాయి. ఇందులో తమిళనాడులో రూ. 4.87 కోట్లు, కర్ణాటకలో రూ. 3.04 కోట్లు, కేరళలో రూ. 1.69 కోట్ల మేర అడ్వాన్స్ బుకింగ్స్ నమోదయ్యాయి. ఒక్క చెన్నైలోనే 86 శాతం ఆక్యుపెన్సీతో రూ. 1.18 కోట్లు వసూలయ్యాయి. హైదరాబాద్, కోయంబత్తూర్, కొచ్చి వంటి నగరాల్లోనూ ఈ చిత్రానికి విశేష స్పందన లభిస్తోంది. మొత్తం బుకింగ్స్‌లో తమిళ వెర్షన్ వాటా (రూ. 10.17 కోట్లు)తో ఉండగా, తెలుగు వెర్షన్ ద్వారా రూ. 42.21 లక్షల వసూళ్లు వచ్చాయి. బుకింగ్స్ పూర్తిస్థాయిలో ప్రారంభమైతే ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని ట్రేడ్ విశ్లేషకులు భావిస్తున్నారు.

ఈ చిత్రంలో పూజా హెగ్డే కథానాయికగా నటించగా, బాబీ డియోల్, ప్రకాశ్ రాజ్, గౌతమ్ వాసుదేవ్ మీనన్, ప్రియమణి వంటి భారీ తారాగణం కీలక పాత్రలు పోషించారు. అనిరుధ్ రవిచందర్ సంగీతం అందించిన ఈ చిత్రం, ఈ ఏడాది కోలీవుడ్‌లో అతిపెద్ద ఓపెనింగ్స్ సాధించే చిత్రాలలో ఒకటిగా నిలవడం ఖాయంగా కనిపిస్తోంది.



పవర్ ప్యాక్డ్ పెర్ఫార్మర్ ఆఫ్ ది ఇయర్ గా మెరిసిన మానుషి చిల్లార్ అద్భుతమైన కొత్త చిత్రాన్ని షేర్ చేసింది మరియు ఫోటోలో, మానుషి మెరిసే గౌనులో అద్దం దగ్గర నిలబడి ఉన్నట్లు కనిపిస్తుంది.

## స్పిరిట్ వంగా అప్డేట్.. సినిమా కోసం నెక్స్ట్ లెవెల్లా



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ చేతిలో ప్రస్తుతం ఉన్న ప్రాజెక్టుల లిస్ట్ చూస్తే, రాబోయే రెండేళ్లపాటు ఇండియన్ బాక్సాఫీస్‌లో ఆయన హవా కొనసాగడం ఖాయమనే అభిప్రాయం ట్రేడ్ వర్గాల్లో వ్యక్తమవుతోంది. ముందుగా ఆడియన్స్ ముందుకు రానున్న ఫౌజీపై భారీ అంచనాలుండగా, ఆ వెంటనే స్పిరిట్ కోసం ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ రెండు సినిమాలు జానర్ పరంగా భిన్నంగా ఉండటంతో పాటు, ప్రభాస్ కెరీర్‌లో మరో కొత్త దశను ఆవిష్కరిస్తాయని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు. రీసెంట్‌గా స్పిరిట్ సినిమాకు సంబంధించిన షూటింగ్ అప్డేట్ పై డైరెక్టర్ నుంచి వచ్చిన ఇన్ఫర్మేషన్ ఫ్యాన్స్‌లో కొత్త ఉత్సాహాన్ని నింపింది. ఆల్రెడీ స్పిరిట్ షూటింగ్ 40% పూర్తైందని ఆయన చెప్పారు. మూవీ అనుకున్న ప్లాన్ ప్రకారమే ముందుకు సాగుతోందనే సంకేతాలు కనిపించడంతో, 2027 రిలీజ్‌పై నమ్మకం మరింత బలపడింది. ఇప్పటికే దేశవ్యాప్తంగా అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న సినిమాల లిస్ట్‌లో చోటు సంపాదించుకున్న ఈ ప్రాజెక్ట్‌పై సోషల్ మీడియాలో డిస్కషన్ కూడా వేగం పుంజుకున్నాయి. ప్రస్తుతం ప్రభాస్ విదేశాల్లో హాలీడేస్ ను ఎంజాయ్ చేస్తున్నప్పటికీ, తిరిగొచ్చిన వెంటనే ఆయన షెడ్యూల్ మళ్లీ బిజీ కానుంది. ముందుగా ఫౌజీ షూటింగ్‌కు డేట్స్ కేటాయించి, తర్వాత స్పిరిట్ తర్వాతి షెడ్యూల్స్‌లో పాల్గొనే అవకాశం ఉందని సమాచారం. భారీ స్థాయి సినిమాలను సమాంతరంగా సమన్వయం చేస్తూ ముందుకు సాగడం ప్రభాస్ కెరీర్‌లో ప్రత్యేకంగా కనిపిస్తోంది. మరోవైపు డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా వర్కింగ్ స్టైల్ కూడా ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. సాధారణంగా తన సినిమాలకు సంబంధించిన షూటింగ్ వివరాలను తరచుగా బయటపెట్టని ఆయన, అవసరమైన సందర్భాల్లో మాత్రమే రియాక్ట్ అవుతారనే సంగతి తెలిసిందే. అందుకే స్పిరిట్ షూటింగ్ పై ఆయన డైరెక్ట్ గా మాట్లాడటం ఫ్యాన్స్ లో మరింత ఆసక్తిని పెంచింది. సినిమా గురించి చిన్న అప్డేట్ వచ్చినా పెద్ద డిస్కషన్ గా మారే స్థాయిలో ఈ కాంబినేషన్‌పై అంచనాలు నెలకొన్నాయి. దీంతో మరో ఇంట్రెస్టింగ్ విషయం సోషల్ మీడియాలో వినిపిస్తోంది. షూటింగ్ వర్క్ శరవేగంతో సాగుతున్నాయంటే, ఇక ఫస్ట్ లుక్ ఎప్పుడు? టీజర్ రిలీజ్ కు ఇంకా ఎంత టైముంది? అనే డిస్కషన్ ఫ్యాన్స్ లో మొదలైంది. అఫీషియల్ అనౌన్స్‌మెంట్స్ ఇంకా రాకపోయినా, ప్రతి చిన్న అప్‌డేట్‌ను సెలబ్రేట్ చేసే స్థాయికి ఈ సినిమాపై క్రేజ్ పెరిగింది. 2027 బాక్సాఫీస్ రేసులో స్పిరిట్ కీలక పోటీదారుగా నిలిచే అవకాశాలపై ఇప్పటికే సినీ వర్గాల్లో విశ్లేషణలు మొదలయ్యాయి.

Printed by:KALICHETI VENKAIAH, KADIVEDU VILLAGE AND POST, CHILLAKURU MANDAL, TIRUPATI Dist, A.P-524410. Published by:KALICHETI VENKAIAH, KADIVEDU VILLAGE AND POST, CHILLAKURU MANDAL, TIRUPATI Dist, A.P-524410. Owned by:KALICHETI VENKAIAH, KADIVEDU VILLAGE AND POST, CHILLAKURU MANDAL, TIRUPATI Dist, A.P-524410. Printed at:SINDHURA DARSINI PUBLICATION, KADIVEDU VILLAGE AND POST, CHILLAKURU MANDAL, TIRUPATI Dist, A.P-524410. Editor: KALICHETI VENKAIAH, KADIVEDU VILLAGE AND POST, CHILLAKURU MANDAL, TIRUPATI Dist, A.P-524410. Email:SINDHURADARSINI.2023@Gmail.com, Cell:7569677170,RNI/APTEL/2023/87662